



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 197 | గురువారం 08 జనవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## అమరావతికి చట్టబద్ధత కల్పించండి..

- అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తి
- జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం
- 60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణ
- రాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి

2లో

## నోబెల్ గ్రహీతకు సర్ నోటీసులు..

- పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ జాబితా సమగ్ర సర్వే
- అమర్త్యసేన్‌కు నోటీసులు పంపిన ఎన్నికల సంఘం
- ఎన్నికల సంఘంపై టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ విమర్శలు

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం



పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ జాబితా సమగ్ర సవరణ కోసం చేపట్టిన సర్ పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సర్వేలో భాగంగా విచారణకు రావాలంటూ ఎన్నికల సంఘం పలువురు ఓటర్లకు నోటీసులు పంపింది. ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ కు కూడా ఈ నోటీసులు పంపడం

- మిగతా 2లో..

## కుక్కలు కరుస్తాయని ముందే ఎవరూ ఊహించరు

- కుక్క ఏ మూడ్‌లో ఉందో ఎవరూ ఊహించలేరన్న సుప్రీం ధర్మాసనం
- కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న



న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

వీధి కుక్కల వివాదంపై చేపట్టిన విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కుక్కలు కరవబోతున్నాయా లేదా అనే విషయాన్ని అవి దగ్గరకు

- మిగతా 2లో..

# నీటి విషయంలో రాజకీయాలొద్దు

- వచ్చే జనవరికి పునరావాసం పూర్తి
- మార్చికి ప్రాజెక్టు జాతికి అంకితం : 'పోలవరం' సందర్శన అనంతరం ఏపీ సీఎం చంద్రబాబు

ఏలూరు- సూర్య వాస్తవం

తెలుగు రాష్ట్రాల మధ్య నీటి విషయంలో రాజకీయాలు వద్దని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరి జలాల వినియోగంపై తలెత్తిన వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులను తానే నిర్మించినట్టు చెప్పారు.నీటి విషయంలో రాజకీయాలు చేయకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.. సముద్రంలో కలిసిపోయే నీటిని ఆంధ్రప్రదేశ్ వాడుకుంటే తప్పేంట న్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నార న్నారు. ఒక అబద్ధం చెబితే నిజం అయిపోతుందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీటి విషయంలో రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు తెలుగు జాతి ఒక్కటే ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉండాలి. భావోద్వేగాలతో ఆటలాడటం మంచిది కాదు' అని ఆయన అన్నారు.

**జనవరి నాటికి పునరావాసం పూర్తి**

వచ్చే సంవత్సరం (2027) జనవరి నాటికి పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1కు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు పునారావాసం పూర్తి చేయనున్నట్టు ప్రకటించారు. బుధ వారం పోలవరం ప్రాజెక్టును ఆయన సందర్శించారు.




ముందుగా వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గం గుండా వెళ్లి ప్రాజెక్టు పనుల్లోని గ్యాప్1, 2 ఈసీఆర్ఎఫ్ డ్యామ్, డయాఫ్రంవాల్ పనులను పరిశీలించారు. కుడి ప్రధాన కాలువ కనెక్టివిటీ పనులను చూశారు. పనుల పురోగతికి సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించి అధికారులకు పలు సూచనలు చేశారు. గెస్ట్ హౌస్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ, నిర్వాసితుల

- మిగతా 2లో..



## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... కోర్టుకు చేరిన ఎఫ్ఎస్ఎల్ కీలక నివేదిక

- నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి డిజిటల్ ఆధారాల సేకరణ
- ఫోరెన్సిక్ నివేదికను సిట్ అధికారులు తీసుకునే అవకాశం
- పెద్ద పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి సేకరించిన డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఫ్లూ) నివేదిక కోర్టుకు చేరింది. ఈ నివేదికను సిట్ అధికారులు తీసుకునే అవకాశం ఉంది. స్కామ్ బయటపడిన వెంటనే చాలా మంది

- మిగతా 2లో..

# కాంగ్రెస్ ఆకర్ష్

- మున్సిపల్ ఎన్నికల వేళ సీఎం స్కెచ్
- హస్తం గూటికి ఖమ్మం బీఆర్ఎస్ కార్పొరేటర్లు
- గతంలో వైఎస్, ఆ తర్వాత కేసీఆర్ రూట్‌లోనే రేవంత్‌రెడ్డి
- పార్టీపరంగా ఎక్కువ సీట్లే లక్ష్యం

హైదరాబాద్- సూర్య వాస్తవం



పంచాయతీ ఎన్నికల్లో పట్టు సాధించినట్టుగా చెబుతున్న కాంగ్రెస్.. ఇప్పుడు మున్సిపల్ ఎలక్షన్ల ముందుగా భారీ స్కెచ్ వేసినట్టు కనబడుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాదిరిగానే ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా 'ఆపరేషన్ ఆకర్ష్'కు తెరతీసినట్టు కనబడుతోంది. ఇందులో భాగంగా ఖమ్మం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కార్పొరేటర్లు బుధవారం సీఎం సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్తగూడెం పర్యటన చేపట్టిన రోజేకార్పొరేటర్లు అధికార పార్టీ కండువా కప్పుకోవటం గమనార్హం. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 80 శాతం స్థానాలను కైవసం చేసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. అయితే ఎన్నికల కమిషన్ దృష్టిలో అవి పార్టీ, గుర్తు రహిత ఎలక్షన్లు. అందువల్ల మాదే పై చేయి అంటే.. కాదు కాదు మాదే పైచేయంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారం చేసుకున్నాయి. కానీ త్వరలో జరగబోయే

- మిగతా 2లో..



## ఏపీలో టాటా పవర్ భారీ పెట్టుబడి..

- రూ. 6,675 కోట్లతో నెల్లూరులో సోలార్ యూనిట్
- 10 గిగావాట్ల ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల మండలి ఆమోదం
- ప్రత్యక్షంగా 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఇది ఏపీపై విశ్వాసానికి నిదర్శనమన్న మంత్రి నారా లోకేశ్

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# నోబెల్ గ్రహీతకు సర్ నోటీసులు..

(మొదటి పేజీ తరువాయి)

వివాదాస్పదంగా మారింది. నోబెల్ గ్రహీతకు నోటీసులు పంపడంపై అధికార టీఎంసీ ఎంపీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం అమర్త్యసేన్ సొంత జిల్లా బీర్భూమ్ లో నిర్వహించిన ర్యాలీలో అభిషేక్ బెనర్జీ ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. అభిషేక్ బెనర్జీ ఆరోపణలపై ఎన్నికల సంఘం రాష్ట్ర అధికారులు వెంటనే స్పందించారు. అమర్త్యసేన్ కు నోటీసులపై మీడియా ద్వారా వివరణ ఇచ్చారు. అమర్త్యసేన్ పేరు విషయంలో చోటుచేసుకున్న స్పెల్లింగ్ మిస్టేక్ కారణంగా సిస్టం నోటీసులు పంపిందని, స్పెల్లింగ్ మిస్టేక్ సరిచేయాలని బూత్ లెవెల్ అధికారికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. అమర్త్యసేన్ విచారణకు రావాల్సిన అవసరం లేదని వివరించారు. కాగా, రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై అధికార టీఎంసీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. సర్వే పేరుతో టీఎంసీ అనుకూల ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతికి చట్టబద్ధత కల్పించండి..

- అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తి
- జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై వెసులుబాటు కల్పించాలని విన్నపం
- 60:40 నిష్పత్తితో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని వివరణ
- రాష్ట్రానికి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు.

అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... కోర్టుకు చేరిన ఎఫ్ఎస్ఎల్ కీలక నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

నిందితులు తమ మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశారని, రీసెట్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయినా ఆధునిక ఫోరెన్సిక్ సాంకేతికతతో డిలీట్ అయిన డేటా, కాల్ రికార్డులు, చాట్స్, ఫైల్స్‌ను రికవరీ చేసినట్టు సమాచారం. ఈ రికవరీ డేటాలో ఏం ఉందో తెలిస్తే కేసు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది. ఈ రిపోర్ట్ సిట్ చేతికి అందితే... ఆర్థిక లావాదేవీలు, రాజకీయ నాయకులతో సంబంధాలు, లంచాలకు సంబంధించిన ఆధారాలు వెలుగులోకి రావచ్చు. దీంతో ఇప్పటికే నిందితులుగా ఉన్నవారితో పాటు మరికొందరి పెద్ద పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నివేదికలో ఏం బయటపడుతుందోనని రాజకీయ నాయకులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు.

# కాంగ్రెస్ ఆకర్ష్

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్, ఆ తర్వాత చేపట్టబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు.. పార్టీలు, వాటి గుర్తుల ఆధారంగానే జరుగుతాయి. అందువల్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటికీ ఇవి కీలకమైనవి. ముఖ్యంగా అధికార పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి ఇవి అత్యంత ప్రతిష్ఠాత్మకం కానున్నాయి. ఈ క్రమంలోనే 'ఆపరేషన్ ఆకర్ష్'ను ప్రారంభిం చినట్టు సమాచారం. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ నేతల వాదన కాస్త విడ్డూరంగా కనిపిస్తోంది. 'గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల పదవీ కాలం మూడేండ్లు, నాలుగేండ్లు ఉన్నప్పుడే బీఆర్ఎస్ వారిని తనవైపునకు లాక్కుంది. కానీ మేం అలాకాదు.. ఇప్పుడు కాంగ్రెస్ కండువా కప్పుకున్న కార్పొరేటర్ల పదవీ కాలం కొద్ది నెలల్లోనే ముగి యనుంది. ఈలోపే ఎన్నికల నోటిఫికేషన్ రానుంది.. అందువల్ల ఇది తప్పేం కాదొా' అంటూ వారు తమ పార్టీ చర్యలను సమర్థించుకోవటం గమనార్హం.

**తుమ్మల నేతృత్వంలో చేరికలు..**

కాగా ఖమ్మం కార్పొరేషన్‌కు చెందిన ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. దనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవొ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అధికార పార్టీ కండువా కప్పుకున్నారు. వీరితోపాటు గతంలో గులాబీ పార్టీ నుంచి హస్తం గూటికి చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మి, జి.చంద్రకళ, డి.సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణొ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారా యణ, నాయకులు తుమ్మల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు కరుస్తాయని ముందే ఎవరూ ఊహించరు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేంతవరకు ఎవరూ ఊహించలేరని పేర్కొంది. ఈ సమస్యకు చికిత్స కంటే నివారణే ముఖ్యమన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. కుక్కల కాటు వల్ల మరణాల కన్నా రోడ్డు ప్రమాదాలతోనూ ఎక్కువ మంది చనిపోతున్నారని తెలిపింది. వీధి కుక్కల రక్షణపై పెద్ద మొత్తంలో పిటిషన్‌లు దాఖలు అవుతుండడంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. అందరూ కుక్కల గురించే ఆలోచిస్తుంటే, ఇతర జంతువుల జీవితాల సంగతేంటి అంటూ ప్రశ్నించింది. కోళ్లు, మేకల గురించి ఎందుకు మాట్లాడరు? వాటివి ప్రాణాలు కావా అని ఈ కేసులో కుక్కల రక్షణపై వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌ను ప్రశ్నించింది. అంతేకాకుండా రోడ్లు, పాఠశాలల వద్ద కుక్కల వల్ల ప్రమాదాలు జరగడంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రైల్వే స్టేషన్లు తదితర ప్రదేశాల్లో కుక్కలు కరుస్తోన్న ఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయాలని అధికారులను ఆదేశించింది.

**అన్ని కుక్కలకు షెల్టర్లు కష్టం**

దీనిపై న్యాయవాది కపిల్ సిబల్ స్పందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల్లో కుక్కలకు టీకాలు వేయడం, స్టెరిలైజ్ చేయడం, షెల్టర్లు నిర్మించడం వంటి పద్ధతులతో వీధి కుక్కల సమస్య తగ్గుతోందని తెలిపారు. అయితే భారత్‌లో ఈ పద్ధతులను సరైన విధంగా పాటించకపోవడం, వీధుల్లో చెత్త విపరీతంగా పేరుకు పోవడంతో వీటి బెడద తీవ్రమవుతోందన్నారు. తీహార్ జైలులో ఖైదీలకు ఇచ్చే ఆహారం ఏంటో మీకు తెలిస్తే, కుక్కల షెల్టర్లలో ఇచ్చే ఆహారం కూడా అలాగే ఉంటుందని అన్నారు. దీనిపై సుప్రీం కోర్టు, ఎన్‌జీఓలు షెల్టర్లలో ఆహారం అందిస్తాయి అని చెప్పగా, 1.5 కోట్ల కుక్కలకు అది సాధ్యం కాదని సిబిల్ అన్నారు.

వీధి కుక్కలను తరలించే అంశంపై అత్యున్నత ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. అటు విద్యా సంస్థ లు, ఆస్పత్రులు, రైల్వేస్టేషన్లలో కుక్కకాటు కేసులు పెరుగు తున్న నేపథ్యంలో గతేడాది నవంబర్ 7న కీలక ఆదేశాలు జారీచేసింది. బహిరంగ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను షెల్టర్లకు తరలించి, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయాలని ఆదేశించింది.

ఏ కారణం చేతనైనా మళ్లీ వాటిని పట్టుకున్న ప్రదేశంలోనే వదిలేయొద్దని స్పష్టంచేసింది. ఈ ప్రాంగణాల్లో కుక్కలు లేవని నిర్ధరించుకునేందుకు క్రమంతప్పకుండా తనిఖీలు చేయాలని తన ఆదేశాల్లో పేర్కొంది. జాతీయ రహదారులపై తిరుగుతున్న పశు వులను కూడా షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు సూచించింది. జంతు సంక్షమ ఎన్‌జీవోల తరపున హాజరైన న్యాయ వాది కాలిన్ గోన్సాల్వ్స్ వాదిస్తూ దేశంలో కుక్కకాట్ల సంఖ్యను ఉన్నదానికంటే ఐదు రెట్లు ఎక్కువగా ప్రభుత్వ నివేదికలు చూపుతున్నాయని ఆరోపించారు. కుక్క కాటు ఇంజెక్షన్‌ల సంఖ్యను కూడా సరైన విధంగా లెక్కించట్లేదన్నారు. 2021 నుంచి 19 రాష్ట్రాల్లో రేబిస్ కేసులు లేవన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగు తోందని వచ్చిన వార్తలను పరిగణనలోకి తీసు కున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని గతేడాది ఆగస్టు 11న ఆదే శించింది. దానిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆ నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దానిని విచారిం చింది. ఆ సందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# నీటి విషయంలో రాజకీయాలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అంశాన్ని ప్రస్తావించారు. 41.15 కాంటూరు పరిధిలో 38,060 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ 16,291 కుటుంబాలను తరలించామని, 21,769 కుటుంబాలను తరలించాల్సి ఉందని చెప్పారు. 75 ఆర్అండ్ఆర్ కాలనీలకు గాను 26 పూర్తి చేశామని, 49 పనులు జరుగుతున్నాయని తెలిపారు. మొత్తం 1.99 లక్షల ఎకరాల భూ సేకరణకు గాను 91,125 ఎకరాలను సేకరించామన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి భూ సేకరణ పూర్తి చేస్తామన్నారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని చెప్పారు. విదేశీ నిపుణుల సలహాలతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నామని, 1,350 మీటర్లకు గాను 87 శాతం పూర్తయిందని చెప్పారు. ఫిబ్రవరి 15కు డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. మెయిన్ డ్యామ్‌లో గ్యాప్ -1 పనులు పూర్తయ్యాయని చెప్పారు. 2027 మార్చి నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. మొదటి దశ పనులు పూర్తయ్యాక రెండో దశ పనుల గురించి ఆలోచన చేస్తామని చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లిచ్చామన్నారు.

**గ్లోబల్ హబ్‌గా రాయలసీమ**

దేశంలో ఎక్కువ ఉద్యానవన పంటలను ఉత్పత్తి చేసే రాయలసీమను గ్లోబల్ హబ్‌గా చేస్తామన్నారు. పోలవరం పూర్తి చేసి రాష్ట్రానికి ఇబ్బందిగా లేకుండా చేస్తానని చెప్పారు.

ఈ ఏడాది ప్రాజెక్టుల్లో 780 టిఎంసిల నీరు ఉందని, వేసవి వెళ్లిన వెంటనే రైతులకు నీరిచ్చే పరిస్థితికి వచ్చామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రెండు రోజుల్లో రైతులకు సొమ్ములు చెల్లించామన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, ఏలూరు జిల్లాలోని ఎంఎల్ఎలు, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో టాటా పవర్ భారీ పెట్టుబడి..

- రూ. 6,675 కోట్లతో నెల్లూరులో సోలార్ యూనిట్
- 10 గిగావాట్ల ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల మండలి ఆమోదం
- ప్రత్యక్షంగా 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు

అమరావతి - సూర్య వాస్తవం




ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. ప్రముఖ టాటా గ్రూప్‌కు చెందిన టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్), రాష్ట్రంలో భారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. నెల్లూరులో రూ. 6,675 కోట్ల పెట్టుబడితో 10 గిగావాట్ల సామర్థ్యం గల ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. దేశంలోనే ఇది అతిపెద్ద ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రం కానుండటం విశేషం. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. ఇఫ్కో కిసాన్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఈ ఫ్యాక్టరీని నిర్మించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాల భూమిని కేటాయించింది. తొలిదశలో 120 ఎకరాలు, భవిష్యత్ విస్తరణ కోసం మరో 80 ఎకరాలు ఉపయోగించనున్నారు. సోలార్ సెల్స్, మాడ్యూల్స్, సెమీకండక్టర్ల తయారీలో ఇంగాట్లు, వేఫర్లు అత్యంత కీలకమైనవి. ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయంగా వీటి ఉత్పత్తి పెరిగి, దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. ఈ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా సుమారు 1,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు 200 మెగావాట్ల గ్రీన్ పవర్ ప్లాంట్‌ను కూడా టీపీఆర్ఈఎల్ ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడిపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లో టాటా గ్రూప్ మరో చారిత్రక పెట్టుబడి పెట్టడం గర్వంగా ఉంది. మా ప్రభుత్వ పాలనా స్థిరత్వం, మౌలిక వసతులు, స్వచ్ఛ ఇంధన తయారీకి ఇస్తున్న ప్రాధాన్యతపై ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం. ఈ ప్రాజెక్టు ద్వారా నాణ్యమైన ఉద్యోగాలు లభిస్తాయి" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో సిద్ధంగా ఉన్న పారిశ్రామిక భూములు, బలమైన మౌలిక వసతులు, పోర్టు కనెక్టివిటీ వంటి అంశాలు ఈ పెట్టుబడిని ఆకర్షించడంలో కీలకపాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టుతో నెల్లూరు ప్రాంతం సోలార్ తయారీ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుంది.



# పారదర్శక పాలనకు మద్దతుగా జనసేనకు చేరిక

- ఓజిలి మండలంలో జనసేనకు భారీ బలం
- గ్రామీణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు
- నాలుగు గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరిక
- కండువాలు కప్పి పార్టీలో కి ఆహ్వానించిన ఉయ్యాల ప్రవీణ్



పెళ్లకూరు- సూర్య వాస్తవం: సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలంలో జనసేన పార్టీకి గ్రామీణ స్థాయిలో విశేష ఆదరణ లభిస్తోంది. వజ్జావారిపాలెం, భువనగిరి పాలెం, అర్మేనిపాడు, చిలమానుచేను గ్రామాలకు చెందిన యువత ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పార్టీ కండువాలు కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్న విధానం గ్రామీణ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి భాగస్వాములం కావాలనే సంకల్పంతో యువత ముందుకు రావడం రాజకీయంగా శుభ సూచకమని పేర్కొన్నారు. గ్రామాల్లో పవన్ కళ్యాణ్ పాలనపై పెరుగుతున్న ఆదరణే ఈ చేరికలకు నిదర్శనమని జనసేన నాయకులు వ్యాఖ్యానించారు. సంప్రదాయ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీ గ్రామీణ యువతలో విశ్వసనీయ వేదికగా మారుతోందని తెలిపారు. ఇతర పార్టీల రాజకీయ విధానాలపై అసంతృప్తితో యువత జనసేన వైపు ఆకర్షితులవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఓజిలి మండల అధ్యక్షుడు ఎర్రమాకు గోపి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మండల నాయకులు తాటిపర్తి శోభన్ బాబు, కోటి, కుందాం పీఏసీఎస్ డైరెక్టర్ గురునాథం తదితరులు పాల్గొన్నారు. యనమాల ప్రేమ్ కుమార్, తురక శ్రీను, మల్లి సాయి కుమార్, మల్లి శశికుమార్, గోజి శ్రీను, యనమల నందగోపాల్, పవన్ కళ్యాణ్, దేవర పల్లి నాగరాజు, ఓజిలి శ్రీనివాసులు, కరణం నాని, మణి తదితర కార్యకర్తలకు జనసేన నాయకులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, ఏఎంసీ డైరెక్టర్ గిండి సతీష్, పోలేరమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు బాలు శెట్టి, కుంపటి శ్రీను, వీరమహిళలు రోహిణి, హేమ తదితర నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## డాలర్‌ను సవాలు చేస్తే అంతేనా...



వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించి సంకెళ్లతో తీసుకెళ్లడం చూస్తుంటే సరిగ్గా 22- 23 ఏళ్ళ క్రితం ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుసేన్‌పై దాడి చేసి, ఆ తర్వాత ఉరితీసిన అమెరికా దుశ్చర్య గుర్తుకు వస్తుంది. సద్దాం జీవాయుధాలు తయారు చేస్తు న్నాడనే ఆరోపణతో యుద్దానికి దిగిన అమెరికా అందుకు ఎటువంటి ఆనవాళ్లను ఇప్పటివరకు చూపలేకపోయింది. ఇప్పుడు కూడా అమెరికా వెనెజువెలాపై దాడిచేయడానికి అసలు కారణం 1974లో సౌదీఅరేబియాతో హెన్రీ కిస్సింజర్ చేసుకున్న ఒప్పందం. ఇది వాస్తవానికి అమెరికా డాలర్ మనుగడ గురించి అని మాత్రం స్పష్టం అవుతుంది. ట్రంప్ చెబుతున్నట్లు మాదక ద్రవ్యాలు, ఉగ్రవాదం, ప్రజాస్వామ్యం వంటి కారణాలు ఏవీకావు. ఇది 50 సంవత్సరాలుగా అమెరికాను ఆధిపత్య ఆర్థికశక్తిగా ఉంచిన పెట్రోడాలర్ వ్యవస్థను కాపాడుకోవడం కోసమే అని గ్రహించాలి. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగ్జ్‌ను కూడా తమ మాట వినకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడం గమనార్హం. అమెరికా బెదిరించి, బలప్రయోగం చేసి డాలర్లతో అంతర్జాతీయ వాణజ్యం జరిగేటట్లు చూస్తూ ప్రపంచంలో సంపన్న దేశంగా చెలామణి అవుతుంది. ఎప్పుడైతే యూరోలో చమురు వాణజ్యం చేస్తానని సద్దాం ప్రకటించారో తన ఆర్థిక వ్యవస్థ కూలిపోతుందని అమెరికా భయపడింది. ఇపుడు కూడా మదురో ఇతర కరెన్సీలలో చమురు వాణిజ్యం చేయడం ప్రారంభించింది అమెరికా భయపడిపోయింది. అందుకనే వెనిజులాను అంతం చేస్తామని ట్రంప్ బెదిరించారు.వెనిజులాలో 303 బిలియన్ బారెల్స్ నిరూపితమైన చమురు నిల్వలు ఉన్నాయి. సౌదీ అరేబియా కంటే ఎక్కువ. మొత్తం ప్రపంచ చమురులో 20 శాతం. వెనెజువెలా ఆ చమురును చైనీస్ యువాన్‌లో చురుకుగా అమ్ముతోంది. డాలర్లలో కాదు. 2018లో వెనెజువెలా డాలర్ నుండి విముక్తి పొందుతామని ప్రకటించింది. వారు యువాన్, యూరోలు, రూబిళ్లు, చమురుకు డాలర్లు తప్ప మరేదైనా అంగీకరించడం ప్రారంభించారు. పైగా, బ్రిక్స్‌లో సభ్యతం కోసం దరఖాస్తుకు సిద్ధమయ్యారు. స్విఫ్ట్‌ను పూర్తిగా దాటవేస్తూ చైనాతో ప్రత్యక్ష చెల్లింపు మార్గాలను నిర్మిస్తున్నారు. వారు దశాబ్దాలుగా డాలర్ ఆధిపత్యం తొలగించేందుకు అవసరమైన నిధులు సమకూర్చుడానికి తగినంత చమురు నిల్వలు వారి వద్ద ఉన్నాయి. మొత్తం అమెరికన్ ఆర్థిక వ్యవస్థ పెట్రోడాలర్ పై నిర్మించారని గుర్తించాలి. చమురు వ్యాపారం డాలర్లతో జరగకపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ కూలిపోతుంది. అందుకనే, 1974లో, హెన్రీ కిస్సింజర్ సౌదీ అరేబియాతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా అమ్మేదైన అన్ని చమురు ధరలను అమెరికా డాలర్లలో నిర్ణయించే విధంగా అవగాహనకు వచ్చారు. అందుకు బదులుగా, అమెరికా ఆ దేశానికి సైనిక రక్షణను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా డాలర్లకు కృత్రిమ డిమాండ్‌ను సృష్టించింది. భూమిపై ఉన్న ప్రతి దేశానికి చమురు కొనడానికి డాలర్లు అవసరం. ఇది అమెరికా అపరిమిత డబ్బును ముద్రించడానికి అనుమతిస్తుంది. ఆ నిధులతోనే సైన్యానికి నిధులు సమకూరుస్తుంది. సంక్షేమ రాజ్యం. లోటు వ్యయం. పెట్రోడాలర్ సైనిక విమానాలకంటే అమెరికా ఆధిపత్యానికి చాలా ముఖ్యంగా మారింది. అందుకనే దానిని సవాలు చేసే నేతలను అమెరికా సహింపలేదు. 2000లో సద్దాం హుస్సేన్ ఇరాక్ డాలర్లకు బదులుగా యూరోలలో చమురును విక్రయిస్తుందని ప్రకటించాడు. 2003 నాటికి అమెరికా ఆ దేశాన్ని ఆక్రమించుకుంది.ఇరాక్ చమురు వెంటనే డాలర్లకు తిరిగి మారింది. సద్దాంను కొట్టి చంపారు. 2009లో చమురు వ్యాపారం కోసం గడాఫీ గోల్ దినార్ అని పిలువబడే బంగారు మద్దతుగల ఆఫ్రికన్ కరెన్సీని ప్రతిపాదించాడు. హిల్లరీ క్లింటన్ స్వయంగా లీక్ అయిన ఇ మెయిల్‌లు జోక్యానికి ఇది ప్రధాన కారణమని నిర్ధారిస్తాయి. ఇ మెయిల్‌లో ఈ బంగారం లిబియా బంగారు దినార్ ఆధారంగా పాన్ -ఆఫ్రికన్ కరెన్సీని స్థాపించడానికి ఉద్దేశించబడింది. 2011లో నాటో లిబియాపై బాంబులు వేసింది. గడాఫీని లైంగికంగా హింసించి హత్యచేశారు. లిబియాలో ఇప్పుడు బానిసమార్కెట్లు తెరిచిఉన్నాయి.మేము వచ్చాము, మేము చూశాము, అతను చనిపోయాడు! క్లింటన్ కెమెరా ముందు నవ్వాడు. బంగారు దినార్ అతనితోపాటు మరణించింది. ఇప్పుడు మదురో. సద్దాం, గడాఫీలు ఇద్దరి వద్ద కంటే ఐదురెట్లు ఎక్కువ చమురుతో యువాన్‌లో చురుకుగా అమ్ముతున్నారు. డాలర్ నియంత్రణ వెలుపల చెల్లింపు వ్యవస్థలను నిర్మించడంతోపాటు బ్రిక్స్‌లో చేరాలని దరఖాస్తు చేసుకున్నాడు. డాలర్ ఆధిపత్యాన్ని కట్టడి చేసేందుకు నాయకత్వం వహిస్తున్న చైనా, రష్యా, ఇరాన్‌లతో భాగస్వామ్యం ఏర్పరచుకున్నాడు. ఇది యాదృచ్ఛికం కాదు. పెట్రోడాలర్‌ను ఎవ్వరు సవాల్ చేసినా వారు సమాధి కావాల్సిందే. రెండు వారాల క్రితం బిగ్గరగా ఇలా అన్నారు: అమెరికన్ చెమట, చాతుర్యం, శ్రమ వెనిజులాలో చమురు పరిశ్రమను సృష్టించాయి. దాని నిరంకుశ దోపిడీ అమెరికన్ సంపద, ఆస్తిపై నమోదైన అతిపెద్ద దొంగతనం. వెనిజులా చమురు అమెరికాకు చెందిందని నిస్సిగ్గుగా బహిరంగంగా చెబుతున్నారు. ఎందుకంటే అమెరికా కంపెనీలు దీనిని 100 సంవత్సరాల క్రితం అభివృద్ధి చేశాయి. ఈ తర్కం ప్రకారం, చరిత్రలో ప్రతి జాతీయం చేసిన వనరు దొంగతనం. కానీ ఇక్కడ లోతైన సమస్య ఉంది. పెట్రోడాలర్ ఇప్పటికే చనిపోతోంది. రష్యాఉక్రెయిన్ నుండి రూబిళ్లు, యువాన్లలో చమురును విక్రయిస్తుంది. సౌదీ అరేబియా బహిరంగంగా యువాన్ సెటిల్మెంట్ల గురించి చర్చిస్తుంది. ఇరాన్ సంవత్సరాలుగా నాన్-డాలర్ కరెన్సీలలో వ్యాపారం చేస్తోంది. చైనా 185 దేశాలలో 4,800 బ్యాంకులతో స్విఫ్ట్‌కు తమ స్వంత ప్రత్యామ్నాయమైన సిప్స్‌ని నిర్మించింది. బ్రిక్స్ డాలర్‌ను పూర్తిగా దాటవేసే చెల్లింపు వ్యవస్థలను చురుకుగా నిర్మిస్తోంది. ఎంబ్రిడ్జ్ ప్రాజెక్ట్ కేంద్ర బ్యాంకులు స్థానిక కరెన్సీలలో తక్షణమే లావాదేవీలను పరిష్కరించడానికి అనుమతిస్తుంది. 303 బిలియన్ బ్యారెళ్ల చమురుతో వెనిజులా బ్రిక్స్‌లో చేరడం వల్ల ఇది విపరీతంగా వేగవంతం అవుతుంది ప్రస్తుతం అమెరికా సైనిక దాడి కేవలం డాలర్ అస్తిత్వానికి ఎదురవుతున్న ఈ ప్రమాదం కారణంగానే జరిగిందని స్పష్టమవుతుంది. మాదకద్రవ్యాలను ఆపకపోవడం అన్నది కేవలం ఓ సాకు మాత్రమే. వెనెజువెలా అమెరికా కొకైన్‌లో 1 శాతం కంటే తక్కువ వాటా కలిగి ఉంది. పైగా, మదురో ఉగ్రవాద సంస్థను నడుపుతున్నాడని ఎటువంటి ఆధారాలు లేవు. ఎన్నికలు లేని సౌదీ అరేబియాకు మద్దతు ఇస్తున్న అమెరికా ప్రజాస్వామికంగా ఎన్నికైన మదురోను కూల్చడం వెనుక ఆర్థిక ప్రయోజనాలే బలీయంగా ఉన్నాయని స్పష్టం అవుతుంది. అయితే చరిత్ర గతి ఎప్పుడూ ఒకే విధంగా ఉండబోదని అమెరికా గ్రహించాలి. అంతర్జాతీయంగా నానాటికీ అమెరికా ఒంటరి అవుతూ ఉండగా, సరికొత్త సమీకరణాలు ఏర్పడుతున్నాయి. ఐరోపా యూనియన్ సైతం అమెరికా ఉనికి చూసి నేడు అప్రమత్తం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. బ్రిక్స్ సమీకరణాలు ఒకవైపు, చైనా,- రష్యా మరోవైపు బలమైన ప్రతిఘటన ఇచ్చేందుకు సిద్ధపడుతోంది.

# ఏపీలో ఉపాధి పోరు

**విజయవాడ - సూర్య వాస్తవం**

ఒకరిది ఉనికి కోసం పోరాటం. మరొకరిది ఆధిపత్యం కోసం ఆరాటం. పేదల కోసం తాము ఎంతో ఆలోచించి తెచ్చిన పథకం రూపురేఖలు మార్చారని కాంగ్రెస్..అప్పటి కంటే ఇంకా గొప్పగా తీర్చిదిద్దామని బీజేపీ ఎవరి వాదన వారిది. ఈ నేపథ్యంలో ఏపీలో ఇంట్రెస్టింగ్‌గా పొలిటికల్ సీన్ కనిపిస్తోంది. ఆఫ్టర్ ఏ లాంగ్ నవ్యాంధ్ర సెంట్రిక్‌గా..జాతీయ పార్టీలైనా.. కాంగ్రెస్, బీజేపీ ఎత్తుకు పైఎత్తు పాలిటిక్స్‌కు తెరలేపాయి. విభజన తర్వాత ఏపీలో డిపాజిట్లు కూడా దక్కించుకోలేని పరిస్థితిల్లో..వెంటిలేటర్ మీద కొనసాగుతోన్న హస్తం పార్టీ..అదును చూసి కమలం పార్టీని కార్నర్ చేసే స్కెచ్ వేస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు అతిపెద్ద అస్త్రంగా మారింది. ఓవైపు పార్లమెంట్‌లో.. దేశవ్యాప్తంగా ఎన్డీయే సర్కార్ తీరుకు నిరసనగా విమర్శల దాడి చేస్తూనే ఉంది హస్తం పార్టీ. సేమ్‌టైమ్ గతంలో ఏపీ వేదికగా పురుడు పోసుకున్న ఉపాధి స్కీమ్‌లో..ఇప్పుడు కేంద్రం తెచ్చిన మార్పులను వ్యతిరేకిస్తూ.. రాయలసీమ సెంట్రిక్‌గా అతిపెద్ద ప్రొటెస్ట్‌కు వ్యూహాలు రచిస్తోంది. దీంతో కాంగ్రెస్ స్కెచ్‌కు చెక్ పెట్టేందుకు..ఏపీలోనే హస్తం పార్టీ దూకుడుకు బ్రేకులు వేసేందుకు కమలం పార్టీ వేస్తున్న ప్లాన్స్.. పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ సర్కార్-1 హయాంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. 2006 ఫిబ్రవరి నెలలో ఏపీలోని అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని




బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అయితే లేటెస్ట్‌గా ఉపాధి హామీ పథకం పేరును జీ రాం జీ స్కీమ్‌గా పేరు మార్చింది కేంద్రఅంతేకాదు ఉపాధి హామీ రూపురేఖలనే మార్చేసింది. మోదీ సర్కార్ నిర్ణయానికి వ్యతిరేకంగా..ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏపీ సెంట్రిక్‌గా ప్రారంభమైన పథకంపై..అదే చోట కేంద్రం తీరుకు నిరసనగా..అతిపెద్ద ప్రొటెస్ట్‌కు ప్లాన్ చేస్తోంది. ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లిలో షర్మిల దీక్ష చేయబోతున్నారు.ఈ సభకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే అటెండ్ వస్తారని అంటున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు కనుక ఈ దీక్షకు వస్తే.. దేశవ్యాప్త చర్చకు దారితీయడం ఖాయం. దీంతో కాంగ్రెస్‌కు ధీటుగా బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందట. ఏపీలో కాంగ్రెస్ విమర్శలను చెక్ పెట్టాలని..జీ రాం జీ స్కీమ్‌లో తెచ్చిన మార్పులతో మేలెంత అన్నది వివరించేందుకు రెడీ అయిందిఈ మధ్యే అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాల పేరుతో ప్రజల్లోకి వెళ్లారు ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్. ఇప్పుడు ఆయనకు ఇంకో టాస్క్ అప్పగిం చిందట బీజేపీ అధినాయకత్వం. జీ రాం జీ చట్టంపై.. అంటే ఉపాధి హామీ పథకంలో తీసు కొచ్చిన మార్పులతో ఎంత మేలు జరగబోతోందో వివరించేందుకు పీవీఎన్ మాధవ్ యాత్ర చేపట్టబోతు న్నారట. ఏపీలోని అన్ని జిల్లాలలో సభలు, సమావేశాలు పెడుతూ కొత్త చట్టం ద్వారా ప్రజలకు ఎంత ఉపయోగం జరగనుంది.. గతానికి కంటే ఎక్కువగా కలిగే ప్రయోజనం ఏమిటనేది వివరించా లని చూస్తున్నారట. గతంలో ఉన్న 100 పని దినా లను 125 రోజులకు పెంచడంతో పాటు.. పేదలను దృష్టిలో పెట్టుకుని పలు నిర్ణయాలను తీసుకున్నట్లు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారట.కేంద్రం జాతీయ ఉపాధి హామీ పథకానికి గండి కొడుతోందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి ఇక్కడే స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలనేది కమలనాథుల వ్యూహంటున్నారు. అందుకే పీవీఎన్ మాధవ్‌తో యాత్రకు శ్రీకారం చుడుతున్నారని..ఈ యాత్రకు కేంద్రమంత్రులు, జాతీయ నేతలను కూడా తరలివచ్చి..కాంగ్రెస్ అలిగేషన్స్‌పై కౌంటర్ ఇవ్వడంతో పాటు..కమలం పార్టీకి ఇంకింత మైలేజ్ తెచ్చే ప్లాన్ చేస్తున్నారట. ఇలా ఉపాధి హామీ పథకంపై..ఏపీ సెంట్రిక్‌గా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారేలా కనిపిస్తోంది.

# వైసీపీలో అమలాపురం ఫైట్

**కాకినాడ - సూర్య వాస్తవం**

సాధారణంగా ఎన్నికలు దగ్గరపడుతుండడంతో సీట్లు దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతుంటారు.. దానికోసం ప్రచార అస్త్రాలతోపాటు ప్రజలతో మమేక మవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం.. అధినేతలను, ముఖ్యనేతలను కలుసుకుని తన గుర్తిం పును పదిలపరచుకోవడం వంటివి చూస్తుంటాం.. కానీ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలా పురంలో ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ సీపీ లో పరిస్థితి దీనికి భిన్నంగా మారింది.. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల కాలం ఉన్నా వైసీపీ నాయకులు వైసీపీ అసెంబ్లీ సీటు కోసం నానా హైరానా పడుతున్నారు.. బరిలో మేమున్నామంటే మేమున్నామంటూ నియోజక వర్గ సమన్వయకర్తతో సంబంధం లేకుండా ఎవరికి వారు తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకు నేందుకు వీర ప్రయత్నాలు చేస్తున్నారు.. 2012 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర పరాజయం తరువాత చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. ఇదే తీరు అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలోకూడా కనిపించింది.. అయితే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్పు తరువాత అనూహ్య మైన మార్పు కనిపిస్తోంది.. అమలాపురం నియోజకవర్గంలో తిరుగులేని పాత్ర పోషించిన మాజీ మంత్రి విశ్వరూప్ నియోజకవర్గానికి దూరమవ్వడం.. ఆయన కుమారుడు శ్రీకాంత్ నాయకత్వాన్ని అంగీకరించని కొందరు పార్టీ నేతలు పక్కచూపులు చూడడం.. మొత్తం మీద నియోజకవర్గంలో వైసీపీ ఐక్యతా రాగం బీటలువారి రిజర్వుడు కేటగిరిలో ఉన్న కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రస్ఫుష్టంగా కనిపిస్తున్నాయి.. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలో ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ అసహనం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయముందని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.. అంటే అమలాపురం వైసీపీలో సీటు కోసం హీటు పెరిగిందా అన్న సెటైర్లు వినిపిస్తు న్నాయి.. అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ఇటీవల కాలంలో తన



స్పీడు పెంచారు.. మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కకపోవడంతో నియోజకవర్గానికి చాలా కాలం దూరమయ్యారు.. అయితే ఎన్నికల సమయంలో మాత్రం అడపా దడపా ప్రచారంలో పాల్గొన్న అనురాధ మొత్తం మీద సీఈసీ సభ్యురాలిగా పదవిని తెచ్చుకోగలిగారు. దీంతో అప్పటి నుంచి స్పీడు పెంచిన అనురాధ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.. ఓ పక్క పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ప్రత్యేకంగా తన వర్గంతో పరామర్శల నుంచి పలుకరింపుల వరకు ఒక్క రోజులో అనేక చోట్ల చుట్టేస్తున్నారు.. అంతటితో ఆగక సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎంపీ అనురాధ వెంట నడుస్తున్నవారిలో ఎక్కవ మంది గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గమే ఉండడం కనిపిస్తోంది.. ఉప్పలగుప్తంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో మాజీ మంత్రి విశ్వరూప్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఎమ్మెల్సీలు ఫోటోలు లేకుండానే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అక్కడి వారు చింతా అనురాధా నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు చెప్పకనే చెప్పినట్లయ్యింది..

గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించే వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తరచూ కలవడం, ఇటీవల జరిగిన జగన్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎప్పటిలానే కనిపించినా ఈ ఏడాది అయితే మరింత జోరు పెంచినట్లు కనిపిస్తోంది.. అయితే గత కొన్ని నెలలుగా ఒకప్పుడు మాజీ మంత్రి విశ్వరూప్ అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిలో కొంత మంది రమణారావు వెంట కనిపిస్తున్నారు.. జగన్ అజెండాతో కొంత మంది పార్టీ యువత చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడంతోపాటు ఆ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఉనికిని చాటుకునేందుకు మరింత స్పీడు పెంచినట్లు కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ అనురాధ, రమణారావు పలు కార్యక్రమాలకు కలిసి పాల్గొనడం ఆ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ కానీ, ఇతర ముఖ్యనేతలు కనిపించకపోవడంపై చర్చ సాగుతోంది..నియోజకవర్గంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గంలో చాలా మంది పక్కచూపులు చూడడం ఇంతకాలం అసంతృప్తితోనే ఆయన వెంట నడిచారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమ వుతున్నాయి.. ఓటమి తరువాత అందులోనూ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాధ్యతల మార్పు తరువాత వర్గీయులకు వంక దొరికిందా అన్న చర్చ జరుగుతోంది.. ఇటీవల ప్రకటించిన పార్టీ పదవుల్లో ఆశపడి భంగపడ్డ వారు, అధికారంలో ఉన్నప్పుడు తమకేమీ ఉపయోగపడలేదన్న అసంతృప్తితోనే దూరమవుతున్నట్లు కొందరు చెబుతున్నట్లు తెలుస్తోంది.. అయితే ముఖ్య అనుచరగణంలో కొందరు మాత్రం విశ్వరూప్ వెంటే ఉండగా విశ్వరూప్ స్థానికంగా పెద్దగా ఉండకపోవడంతో వారు ఇటీవల కాలంలో సైలెంట్ అవుతున్నారు.. ఇక తప్పక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ పిలుస్తున్నప్పుడు వెళ్లి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. రాబోయే ఎన్నికల పండుగ కోసం ఎదురు చూస్తున్న కొందరు వైసీపీ నాయకులు ముందే కూసిన కోయిల చందంగా ప్రచారార్భాటాలతో దూసుకుపోతుండగా మీరు కోనసీమకు మళ్లీ రావాలంటూ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుకు కొందరు వైసీపీ నాయకులు స్వాగతం పలుకుతున్నారని తెలుస్తోంది.. సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై విరుచుకుపడుతున్న బొజ్జా ఐశ్వర్యకు వైసీపీ బెర్త్ ఖాయం అంటూ మరికొందరు జోష్యం చెప్పడం నియోజకవర్గంలో కనిపిస్తోంది.. ఎన్నికలకు చాలా సమయం ఉన్నా మొత్తం మీద అమలాపురం వైసీపీలో మాత్రం సీట్ కోసం హీట్ కనిపిస్తోంది..

## టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబుకు ఘన సన్మానం

**కడప/ అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** దశాబ్దాల కాలం నుండి తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించిన టువంటి రాయచోటి మాజీ శాసన సభ్యులు రాజంపేట మాజీ ఎంపీ స్వర్గీయ పాల కొండ రాయుడు కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు కి ఇటీవల రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా ప్రసాద్ బాబు వ్యవహరించారు. అందులో భాగంగా బుధవారం ప్రసాద్ బాబు ని రాయచోటిలోని ఆయన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేసి, కలంకారి కండువతో ఘనంగా సన్మానించడం జరిగింది, పై కార్య క్రమంలో కంఠ మునీంద్ర, కంఠ సుబ్బు, తుమ్మ బాల, బాబు నాయుడు, జాజాల మురళి,బద్రి,అజయ్,బలరాం తదితరులు పాలొగొన్నారు.



## హరిహర పుత్రునికి పంచామృత అభిషేకాలు
# ప్రత్యేక అలంకారంలో అయ్యప్ప స్వామి

**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి వద్ద కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వ హించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి మధు గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన బిల్వ అర్చన, అష్టోత్ర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్మాయిల్‌ను సన్మానించిన రాష్ట్ర అధ్యక్షుడు



**పులివెందుల - సూర్య వాస్తవం :** కడప జిల్లా యల్లటూరు గ్రామానికి చెందిన ఇస్మాయిల్ పవిత్ర మక్కా యత్రను విజయవంతం చేసుకుని గ్రామానికి చేరుకున్న సందర్భంగా బుధవారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ రాష్ట్ర నూర్ భాషా సంఘంఅధ్యక్షుడు ఓతూరు రసూల్, రజాక్, సంపత్, సాయీ, తదితర వైసీపీ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి దృశ్యాలువతో, పులహారంతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్మాయిల్ చేపట్టిన పవిత్ర మక్కా యాత్ర విజయవంతం చేసుకొని రావడం జరిగింది అన్నారు. మక్కాకు వెళ్లి స్వామి దర్శించుకుని విజయవంతంగా తిరిగి రావడంతో ఆయనను కలిసి ఆశీర్వదించడం జరిగింది అన్నారు. మక్కా పవిత్ర యాత్ర సుఖమంతం చేసుకుని రావడం సంతోషదగ్గ విషయం అన్నారు. మక్కా నుండి తెచ్చిన పవిత్ర జలాన్ని ఇస్మాయిల్ అందించడం జరిగిందన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

### - గోకులం షెడ్డును ప్రారంభించిన బిటెక్ రవి




**తొండూరు - సూర్య వాస్తవం :** తొండూరు మండల పరిధిలోని బలిజ పల్లె గ్రామంలో బుధవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ బిటెక్ రవి రవీంద్రనాథ్ రెడ్డి ,తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్_నాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బిటెక్ రవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యనికి గురైన గ్రామీణ మౌలిక సదు పాయాలను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోందన్నారు. ముఖ్యంగా పశు పోషకులకు, రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ నిధులనుసద్వినియోగం చేస్తూ ఈ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షమానికి పెద్దపీట వేస్తోందని, రానున్న రోజుల్లో పులివెందుల తాలూకాలోని ప్రతి గ్రామంలోనూ ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. తొండూరు మండల ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుళ్లి పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. బిటెక్ రవి సహకారంతో తొండూరు మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్_నాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తొండూరు మండల ఉపాధి హామీ అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మోదీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ
# రాయలసీమకు ద్రోహం చేసిన వారే

### - డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం:** చంద్రబాబు సీమ ద్రోహి, జగన్ రెడ్డి సీమ ఉద్ధారకుడు అని వైకాపా పార్టీ వాళ్లు, జగన్ రెడ్డి రాయలసీమ ద్రోహి, చంద్రబాబు సీమ ఉద్ధారకుడని తెలుగుదేశం పార్టీ వాళ్లు పరస్పరం విమర్శించుకోవడం, పొగుడుకోవడం విడ్డూరంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆ మాటకొస్తే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముగ్గురు కూడా రాయలసీమకు ద్రోహం, మోసం, అన్యాయం చేసిన వాళ్లే అని తులసి రెడ్డి అన్నారు. గత పదకొండున్నర సంవత్సరాలుగా అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో వీరే అధికారంలో ఉన్నారు.ఈ పదకొండున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి అనేక అన్యాయాలు జరిగాయన్నారు.

1. శ్రీ బాగ్ వడంబడిక ప్రకారం రాజధాని, హైకోర్టులో ఒకదానిని సీమలో ఏర్పాటు చేయాలి. కానీ ఏర్పాటు చేయలేదు.
2. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హెూదా అమలు కాలేదు.
3. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము కేంద్ర ప్రభుత్వం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలి. కానీ ఇవ్వలేదు.
4. విభజన చట్టంలో 13వ షెడ్యూల్డ్ ప్రకారము కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి. కానీ నిర్మించలేదు.
5. విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము దుగరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు నిర్మించాలి. కానీ నిర్మించలేదు.
6. రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం కడప -రాయచోటి-మదనపల్లి -బెంగళూరు నూతన రైల్వే మార్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2008 -09 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసి, పెండ్లిమర్రి వరకు నిర్మాణం పూర్తి చేసింది తర్వాత పనులు ఆగిపోయాయి.
7. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకాళహస్తి వద్ద మన్నవరం విద్యుత్ పరికరాల ప్రాజెక్టును మంజూరు చేసి ప్రారంభించింది.మోడీ ప్రభుత్వం మూసి వేసింది.
8. విభజన చట్టంలో సెక్షన్ 85 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజు లోపల కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు . దీనిని రాయలసీమలో ఏర్పాటు చేయవలసి ఉండగా విశాఖలో పెట్టమని జగన్మోహన్ రెడ్డి, విజయవాడలో పెట్టమని చంద్రబాబు నాయుడు బోర్డుకు లేఖలు రాశారు.
9. గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగ సాగునీటి ప్రాజెక్టులు రాయలసీమకు గుండెకాయ లాంటివి. ఈ ప్రాజెక్టుల కింద ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదు. 2021లో అన్నమయ్య సాగునీటి ప్రాజెక్టు కొట్టుకుపోయింది ఇంతవరకు అతీగతీలేదు. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి ఇలా ఉంటే కొత్త ప్రాజెక్టులు చేపడతామనడం హాస్యాస్పదం. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్న ట్టుంది కూటమి ప్రభుత్వ వాలకం. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, తర్వాత కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచించడం మంచిదని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.



# పబ్లిసిటీ పిచ్చికి పాతర

### - రాజముద్రతో రైతులకు గౌరవం
### - సింహాద్రిపురం టీడీపీ నేత పుప్పాల శ్రీధర్ రెడ్డి




**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏపీ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా నూతన పట్టాదారు. పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి గారు, సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి , మరియు మీసేవ లక్ష్మనారాయణ రెడ్డి పాల్గొని రైతులకు పాసుబుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూగతంలో పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనాన్ని వృధా చేస్తూ, పాసుబుక్కుల పైన, సర్వే రాళ్ల పైన కూడా ఫోటోలు ముద్రించి ప్రజలను ఇబ్బంది పెట్టారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ వ్యక్తిగత ప్రచారానికి తావు లేకుండా, కేవలం ప్రభుత్వ రాజముద్రతో అత్యంతపారదర్శకంగా ఈపాసుబుక్కులను రూపొందించారు. ప్రజాధనం వృధా కాకూడదని, రైతులకు నిజమైన హక్కులు కల్పించడమే ధ్యేయంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అనవసర ఆడంబరాలు లేవు.. కేవలం ప్రజా సంక్షమమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన భాగవత సప్తహ పఠనం



**లింగాల- సూర్య వాస్తవం :** లింగాల మండలం పార్నపల్లి ఏటి గడ్డన శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయం లో బుదవారం భాగవత సప్తహ పఠనం వైభవంగా ముగిసింది. పులివెందుల భాగవత భక్త సమాజం నిర్వహణలో దాతల సహకారాలతో విజయవంతంగా ముగిసింది. 7 రోజుల పాటు అల్పాహారం, అన్నప్రసాదం తది తరం నిర్వాహకులు చక్కగా ఏర్పాటు చేశారని వారికి సమాజం పాలక వర్గం వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భాగవత పండితులు కూడా7 రోజులపాటు భక్తి శ్రద్ధలతో కార్యక్రమం విజయవంతం చేశారని కొనియాడారు. అనంతరం మహిళల చే ఆలయం చుట్టూకలశ ప్రదర్శనం ఓం నమో భగవతేవాసు దేవాయ నామ స్మరణలమధ్య సాగింది. చివరిగా కలశజలం తీర్థ ప్రసాదం లతో పఠనంముగిసింది దాతలు అన్న ప్రసాదవితరణ చేసారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు కర్ణ రామకంచిరెడ్డి ఉపాధ్యక్షులు నరేంద్ర నాయుడు, సుధాకర్ నాయుడు, నిర్వహకులు డి.కొండయ్య, అర్చకులు రమణ నాగభూషణం రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పిచికారీ మందుల రాజ్యం!

### - రైతు పొలాల్లో విషం
### - అధికారుల జేబుల్లో లాభం
### - ఫిర్యాదులు వచ్చినా కదలని వ్యవసాయ శాఖ

**తొండూరు- సూర్య వాస్తవం:** తొండూరు మండలంలో నకిలీ ఎరువులు, పురుగుమందుల దందా రెచ్చిపోతోంది. రైతు పొలాల్లో విషం చల్లుతూ, అధికారుల కళ్ల ముందే అక్రమ వ్యాపారం సాగు తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదులు, వినతులు, హెచ్చరికలు ఏవి వచ్చినా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టే వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. సాగు కాలం ప్రారంభమవ్వగానే నకిలీ మందుల సర ఫరా ఊపందుకుంది. తక్కువ ధర పేరుతో రైతులను వలలో వేసు కుంటూ, పేరున్న కంపెనీల లేబుళ్లు అంటించిన నకిలీ ప్యాట్లు అంగడిల్లో బహిరంగంగానే అమ్ముతున్నారు. ఇవి వాడిన పంటలు మొలైత్తకముందే వాడిపోతుండగా, రైతు చేతిలో అప్పులే మిగులు తున్నాయి. పంట నష్టాలపై రైతులు గగ్గోలు పెడుతుంటే, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం కాగితాల మీద తనిఖీలతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నమూనాలు తీసుకున్నామంటూ కాలయాపన చేయడం తప్ప, ఒక్క అంగడికైనా తాళం వేసిన దాఖలాలు కనిపించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “నకిలీ మందుల దందా అధికారుల ఆశీస్సులతోనే నడుస్తుందా?” అనే అనుమానాలు బలపడుతు న్నాయి. నకిలీ మందుల వాడకంతో దిగుబడి తగ్గడమే కాకుండా, నేల సారత శాశ్వతంగా నాశనం అవుతోందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. ఒక్క సీజన్ నష్టం కాదౌ ఇది రైతు భవిష్యత్తునే బూడిద చేస్తోందని వారు స్పష్టం చేస్తున్నారు. అయినా సంబంధిత శాఖలు మేలుకోకపోవడం దురదృష్టకరమని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. పలువురు రైతులు ఫిర్యాదులు ఇచ్చినా, వ్యాపారులు మాత్రం యథవిధిగా అంగడిలు తెరిచి మందులు అమ్ముతు న్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక అక్రమాలకు మౌన మద్దతా? అన్న ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం లేదు. అధికారుల చేతులు తడిచాయన్న ఆరోపణలు వినిపిస్తున్నా, వాటిపై విచారణకు సైతం ముందడుగు పడడం లేదు.నకిలీ ఎరువులు, మందులపై తక్షణమే ప్రత్యేక దాడులు చేసి, లైసెన్సులు రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రైతుల ఆగ్రహం రోడ్లపైకి వస్తుందని హెచ్చరిస్తున్నాయి.రైతు పంట పొలంలో విషం పడుతుంటే, అధికారులు నిద్ర పోతారా? లేదా నకిలీ దందాకు నేరుగా దారి చూపిస్తున్నారా? సమాధానం చెప్పాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖదే!

## ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై
# గ్రామస్తులకు అవగాహన

**లింగాల- సూర్య వాస్తవం :** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్. ఎస్ విద్యార్థి వాలంటీర్లు “జాతీయ సేవా పథకం” లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 02 జనవరి నుండి 08 జనవరి వరకు లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు బుధవారం అనగా 08 జనవరి న గ్రామంలో “వైద్య శిభిరం” నిర వ్రహించారు. అనంతరం “వ్యవసాయ అధికారులతో రైతుల సంభాషణ కార్యక్రమం” నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్. ఎస్ విభాగం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి లింగాల వైద్య అధికారి డాక్టర్. ప్రసన్న కుమార్ రెడ్డి, సి.హెచ్.ఓ రంగనాథ్, పి.హెచ్.ఎన్ కుసుమ్ కుమారి విచ్చేసారు. ఈ సందర్భంగా సుమారు 50 గ్రామస్థులకు పరీక్షలు చేసారు, ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్తులకు చెప్పారు. అనంతరం ‘వ్యవసాయ అధికారులు తో రైతుల సంభాషణ కార్యక్రమం’ సందర్భంగా పంటలో తెగులు, చీడ పురుగుల నివారణ, సేంద్రీయ వ్యవ సాయంలో మెళుకువలు వ్యవసాయ అధికారులు రైతులకు చెప్పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఇంజినీర్ నజ్మా సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులతో మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, ఎన్.వి. సుబ్బారెడ్డి,_. సుబ్బా రెడ్డి, పీడి డాక్టర్ రాజశేఖర్, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.






## సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

**- సీపీఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపు**



**శ్రీ సత్యసాయి బ్యూరో - జనవరి 7:** జనవరి 18వ తేదీన ఖమ్మం లో నిర్వహించనున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వేమయ్య, రాజేంద్ర బాబు మాట్లాడుతూ 2026 జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగసభ జరుగు తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) భారత గడ్డపై వందేళ్ళ పూర్తి చేసుకుంటున్నదాని. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాలు పార్టీ ఆవర్భవించిన కాన్పూర్ 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశ వ్యాపితంగా ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయనీ. బ్రిటీష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారు, కాన్పూర్, మీరట్, పెషావర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ళలో నిర్బందించారు. అయినప్పటికీ కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా తదితర ప్రజా సంఘా లను నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు, కార్మికులు, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సి.పి.ఐ. నిర్వహించింది. ఈ శతాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు, ఎనెన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పరణతో ఎన్నెన్నో విజ యాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సి.పి.ఐ. తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది. భూమికోసం, భుక్తికోసం నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణ త్యాగాలతో, మూడువేల గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాలభూమిని పంచిన చరిత్ర భారత కమ్యునిస్టుపార్టీది. పున్నప్రవాయిలర్, తెభాగ లాంటి వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యునిస్టు పార్టీది. ఫలితంగానే పాలకులు భూసంస్కరణ చట్టం, గరీభీహతావో, బ్యాంకుల జాతీయకరణ అనేక సంస్కరణలను చేయాల్సివచ్చింది. పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టుపార్టీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జింక చలపతి, కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, మధు, నళ్ళజోడు పవన్ కుమార్, కదిరప్ప, బాలస్వామి, వినోద్ కుమార్, మహదేవ్, వేమ నారాయణ, శేషం మహేంద్ర, చలపతి నాయుడు, మధు నాయక్, ఈఎస్ వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనంలో అనాథ పిల్లల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం - సూర్య వాస్తవం:** అనంతపురం బుడ్డప్ప నగర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనంలో ప్రవేశం కోసం అర్హులైన అమ్మాయిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా బుధవారం తెలిపారు. తల్లిదండ్రులు లేని, తల్లి లేక తండ్రి లేని, నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిలకు మాత్రమే అవకాశం ఉంటుందని వివ రించారు. ఆరేళ్లు పైబడి 11 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అమ్మాయిలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. బాలసదనంలో చేరే అమ్మాయిలకు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు ట్యూషన్, లైబ్రరీ, వైద్యం, ఆహ్లాద కరం వాతావరణం, ఆటలు, మెనూ ప్రకారం మంచి భోజన, వసతి కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్: 63099 39275, 86394 68664 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పురపాలక కార్యాలయ అధికారుల వినతి**

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపల్ కమిషనర్ పేరుతో సైబర్ నేరగాళ్లు చేస్తున్నటువంటి ప్రలోభాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పులివెందుల పురపాలక కార్యాలయ సిబ్బంది పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. సైబర్ నేరగాళు ఆధునిక ఏ వన్ టెక్నాలజీ ద్వారా నకిలీ ఫోను నెంబరు ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయడం మున్సిపల్ సిబ్బంది దృష్టికి వచ్చిన నేపథ్యంలో ప్రజలెవరు అటువంటి వాడిని నమ్మవద్దని మున్సిపల్ కమిషనర్ లేదా మున్సిపల్ సిబ్బంది ఎవరు ఎటువంటి చెల్లింపులను క్యూ ఆర్ కోడ్ ద్వారా లేదా యూపీఐ పేమెంట్ ద్వారా స్వీకరించడం జరగదని, ఏదైనా పురసేవలకు సంబంధించి చెల్లింపులు కేవలం సచివాలయ, పురపాలక కార్యాలయం లేదా పురమిత్ర ద్వారా చెల్లింపు చేసి రసీదు పొందవలెనని తెలియజేశారు.

## గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో గంజాయి విక్రయిస్తున్న సాతుపాటి రాముడు అలియాస్ శివాజీ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరిగుట్ట ప్రాంతంలో గంజాయి వికరిస్తున్న సమాచారం రావడంతో దాడులు చేయగా సాత్పాటి రాముడును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరపరచడం జరిగిందన్నారు.. కోర్టు అతనికి 6000 జరిమానా విధించిందన్నారు. మాదక ద్రవ్యాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రస్తుత కాలంలో చాలామంది యువత ఇలాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే సారా గంజాయి లాంటి అసంఘిక కార్యక్రమాలకు అలవాటు పడిన విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.



**నాడు అభివృద్ధి ప్రదాత ..**

# నేడు నియోజకవర్గ నిర్మాణ విధాత చంద్రబాబు

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్
- రూ.2 కోట్లతో 5.7 కిలోమీటర్ల రోడ్డు పనులకు నిధులు మంజూరు
- కూతేగానిపల్లి దండి కుప్పం రహదారి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**శాంతిపురం - సూర్య వాస్తవం :** కుప్పం నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పనైనా ఎప్పుడైనా చేసేది.చేసి చూపేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరేనని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన మఠం, సోన్నేగాని పల్లి గ్రామ పంచాయతీలు కలుపుకొని పలమనేరు- కుప్పం జాతీయ రహదారి కూతేగాని పల్లి క్రాస్ నుండి దండికుప్పం వరకు నిర్మించనున్న సిమెంటు మరియు తారు రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుమారు రూ.2 కోట్ల రూపాయలతో 5.7 కిలోమీటర్ల రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. 2002 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పట్లో రూ.67 లక్షలలో రోడ్డు నిర్మించారు. పదేళ్లు పాటు కాంగ్రెస్ పార్టీ, ఐదేళ్లపాటు వైసీపీ అది కారంలో ఉన్నా ఈ రోడ్డు గురుంచి ఎవరూ తరువాత పట్టించుకోలేద న్నారు. ప్రజల కష్టాన్ని చూసి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ నూతన రోడ్డు నిర్మాణా నికి నిధులను కేటాయించారు. ఆయన రుణం ఏమిచ్చినా తీర్చుకోలేనిదంటూ కుప్పం ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎంౖ ఉడా అధ్యక్షుడు డాక్టర్ బిఆర్ సురేష్ బాబు, శాంతిపురం మండలం తెదేపా అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మంజునాథ్, మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్రకుమార్, మాజీ మండల అధ్యక్షుడు,గుంజార్లపల్లి సర్పంచ్ జని, సొన్నే గాని పల్లి పంచాయతీ సర్పంచ్ పుష్పావతి మంజునాథ్, పిఏసిఎస్ అధ్యక్షుడు గోపాల్, రెస్కో సభ్యురాలు అనసూయ, నేతలు లెక్కల ముని రెడ్డి, సుగుణమ్మ, దుబాయ్ గౌడు, సల్లాపురెప్ప, ఏపివివిపి సభ్యుడు మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌తోనే ప్రాణ భద్రత

- రహదారి భద్రత నియమాలు పాటించాలి
- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఎంపీ బీకే పార్థసారథి పిలుపు



**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :** ప్రతి ఒక్కరూ రహ దారి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షత ప్రయా ణాలు చేయాలని ఎంపీ బీకే పార్థసారథి ప్రజలకు పిలుపు నిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో" భాగంగా బుధవారం స్థానిక సత్యమ్మ గుడి వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రహదారి భద్రత నియమాలను నిర్లక్ష్యం చేయడం వల్లే రహదారులపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, చట్టానికి విరుద్ధంగా ముగ్గురు, నలుగురు ప్రయా ణించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకుం టున్నాయని, వాటిలో ప్రాణ నష్టం కూడా సంభవి స్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు మొదటి అడుగని, ప్రమాద సమయంలో తల గాయాల నుంచి రక్షణ కల్పించేది ఒక్క హెల్మెట్ మాత్రమేనని పేర్కొన్నారు. డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చునే ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, ఇందుకు జరి మానా విధించబడుతుందని హెచ్చరించారు. కుటుంబ భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకే జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలు నిర్వహిస్తున్నామని, అధికారులతో పాటు ప్రజలందరూ బాధ్యతగా నిబంధనలు పాటించాలని ఎంపీ సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాను ప్రమాదాల రహిత జిల్లాగా రూపొందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రహదారి భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ప్రయాణికుడు సురక్షతంగా గమ్యానికి చేరుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం స్థానిక సత్యమ్మ గుడి వద్ద నుంచి జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ర్యాలీని ఎంపీ బీకే పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి నుంచి శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం గణేష్ గేట్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, సమాచార శాఖ ఏడి పురుషోత్తం, రవాణా శాఖ ఎంవీఐలు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన సీమకే చంద్రబాబు వెన్నుపోటు

- కూటమి రాయలసీమకు తీరని అన్యాయం చేస్తోంది
- వైసీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతురు రసూలు




**పులివెందుల - సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మనిచ్చిన నేలపట్ల కృతజ్ఞత చూపించాలని చోటే అదే నేలకు వెన్నుపోటు పొడిచే వ్యక్తి అని పోసుకున్న రాయలసీమను పట్టించు కోకుండా సీమ ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి కరువుకు ప్రత్యేక మారిన రాయలసీమకు తీరని అన్యాయం చేశారని వైసిపిరాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతురు రసూలు వైసిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పాత ఎంఎల్ఏ ఆఫీసులో విలేకర్ల సమావేశాలలో వైసిపిరాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతురు రసూలు మాట్లాడుతూ గతంలో రాయలసీమకు కృష్ణా జలాలను పరుగులెత్తించిన కల సహకారం చేసింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ప్రజలు ఆయన చేసిన సేవలు ఎన్నడూ మర్చిపోరని రాయలసీమ అంటే అభివృద్ధిని అభివృద్ధి అంటే సాగు నీటి ప్రాజెక్టులు అని దూర దృష్టితో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచించి రాయలసీమ భవిష్యత్తును నీటి అవసరాలకు మూడు దశాబ్దాల క్రితమే అంచనా వేసి డాక్టర్ మైసూరా రెడ్డి, శేష సాయి రెడ్డి తో కలిసి లేపాక్ష నుంచి నంద్యాల వరకు పాదయాత్ర చేపట్టి ఆ పాదయాత్ర ముగింపులో రైతు మహాసభలో సీమ కృష్ణాజలాలు వినియోగం ఎంత అవసరమో ప్రజల ముందు స్పష్టంగా వివరించిన వ్యక్తి దివంగనేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని ముఖ్యమంత్రి అయ్యాక ఆ ఆలోచన కార్యరూపం దాల్చింది కేవలం 11500 క్యూసెక్కుల సామర్థ్యాన్ని ఉన్న పూత రెడ్డి హెడ్ రెగ్యులేటర్ ను సుమారు 44 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యాన్ని పెంచారని గండికోట ప్రాజెక్టును నీరు తెప్పించడం అసాధ్యం అన్న భావన చెరిపేసి సుసాధ్యం చేసి చూపించినారు అని సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు నాంది పలుకుతూ జలయజ్ఞ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సుమారు 4500 కోట్ల రూపాయల వ్యయంతో అమెరికా నుంచి ప్రత్యేక యంత్రాలు ఓడరేవు ద్వారా గండికోట సొరంగాన్ని తెప్పించి నిర్మించే చేశారని ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు రాయలసీమకు జీవనాడిగా మారి చారిత్రక ఘట్టం అని తెలిపారు.

కానీ ఈ కూటమి ప్రభుత్వం రాయలసీమకు తీరని అన్యాయం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమలో నేను పుట్టానని చెప్పుకోవడమే తప్ప రాయలసీమకు ద్రోహం చేశారు తెలంగాణ అసెంబ్లీ సాక్షగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయించానని చెప్పారు .ఇంతవరకు ఆ ప్రకటనను ఖండించలేదు చీము కన్యాయం చేయడం కాదా ఇప్పటికైనా రాయలసీమ రైతులు పరిస్థితులు అర్థం చేసుకొని సుప్రీంకోర్టు లేదా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి తిరిగి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించాలని హైకోర్టు ఏర్పాటు చేయకుండా శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవించని నేతగా మిగిలిపోయిన నేత చంద్రబాబు కాదా? గండ్రేవుల వేదవతి ప్రాజెక్టును శంకుస్థాపన చేసి పనులు చేయకుండా విడిచిపెట్టింది చంద్రబాబు కాదా? ఎయిమ్స్ ఆస్పత్రిని విభజన హామీలలో అనంతపురం వచ్చి ఉంటే దాని మంగళగిరికి తరలించిన సీమకు ద్రోహం చేసింది చంద్రబాబు కాదా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకోవడం న్యాయమా అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తొండూరు మండల్ నాయకులు రామ మునిరెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి వైసీపీ నాయకులు నూరుల్లా చంద్రమౌళి కనక షబ్బీర్ రజాక్ తదితరులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దాం

- "దిశ" సమీక్ష సమావేశంలో ఎంపీ, కమిటీ ఛైర్‌పర్సన్ బి.పార్థసారథి
- కేంద్ర ప్రాయోజిత పథక కార్యక్రమాలలో నిర్దేశిత లక్ష్యలను అధిగమించాలి
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్




**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం:** పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని హిందూ పురం పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్‌పర్సన్ బి..పార్థసారథి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి..పార్థసారథి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు హాజరయ్యారు. సమావేశంలో దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి.పార్థసారథి మాట్లాడుతూ.... గత సమా వేశంలో చర్చించిన అంశాలు, సమస్యలపై తీసు కున్న నిర్ణయాలపై తప్పనిసరిగా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధిని పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో జాయింట్ ఎల్పీఎంల వల్ల సంక్షమ పథకాలు అందగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వ్యక్తిగతంగా మ్యుటేషన్ చేసి రైతులకు లబ్ధి చేకూరేలా త్వరితగతిన సంబంధిత రైతుల పేర్లతో మార్పు చేసి ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి ఫండ్ తో కేంద్ర నిధులు మ్యాచింగ్ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందులో కేంద్ర నిధులు ఎంత రాష్ట్ర నిధులు ఎంత అన్నది స్పష్టత ఉండాలి అన్నారు. అలాగే 2014- 19 లో ఉపాధిహామీ పథకం క్రింద మంజూరు అయి మొదలు పెట్టి పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధిలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేసిన పనులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లింపు చేయడానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను కలెక్టర్‌కి అందజేయాలన్నారు. గతంలో అనర్హులైన వారికి పెన్షన్స్ ఇచ్చారు. దీనిపై సమగ్ర విచారణ చేసి అనర్హులైన వారిని తొలగించాలని, వారి స్థానంలో అర్హులైన వారిని గుర్తించి వారికి పెన్షన్స్ ఇవ్వాలన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి పెన్షన్స్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. స్వామిత్వ కింద పంచాయ తీలలో గ్రామసభల తీర్మానం పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 3వేల జనాభా ప్రాతిపదికన ప్రజల అభీష్టం మేరకే కొత్త వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వెనుకబడిన ప్రాంతం. ప్రకృతి వనరులు ఉన్న జిల్లాలో సోలార్‌ను ఎక్కువగా వినియో గించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా ప్రజల్లోకి తీస్కుళ్లాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేయాలని, ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితం అన్న విషయం తెలియ జేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి అధికారులకు దిశా చైర్పర్సన్ పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉపయోగపడే పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజత కార్యక్ర మాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అదనంగా నిధులు అవసరమైతే కేంద్రం నుంచి తెచ్చుకోవడానికి వీలుంటుందని, అందుకు తాము కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం నిధుల ద్వారా అమలవుతున్న పథకాలు ఏ విధంగా అమలు అవు తున్నాయి వాటిలో లోపాలు ఉంటే ఏ విధంగా వాటిని పరిష్కరించుకొని ప్రజలకు అందించాలని ఈ కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రజాప్రతినిధులు పలు సలహాలు సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకున్నామని వాటిపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... అమ్మడు గూరు గ్రామం మొత్తాన్ని దత్తత తీసుకొని ప్రతి ఇంటిపై సూర్య ఘర్ సోలార్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితమని ఈ విషయాన్ని ప్రజలలో విస్తృతంగా వ్యాప్తి చేయాలన్నారు. జిల్లాలో హైరిస్కు ప్రెగ్నెన్సీ ఉన్నవారికి అతి తక్కువ ధరతో లభించే టర్బిలిన్ ఇంజక్షన్ ను తప్పనిసరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య సేవలలో భాగంగా అల్ట్రాసౌండ్ ట్రాన్స్ యూజర్ సౌకర్యాన్ని జిల్లా కేంద్రంలో ఒకటన్న ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2024- 25లో పల్లె పండుగ ద్వారా మంజూరైన సీసీ రోడ్లలో ఎన్ని పూర్తి చేశారు, ఇంకా పూర్తి చేయాల్సిన వాటి చర్చిం చారు. నియోజకవర్గంలో సామాజిక మరుగుదొడ్లు 60 మంజూరు కాగా, ఇందులో 8 తప్ప, మిగిలినవన్నీ గ్రౌండింగ్ చేశారని, వీటిని పూర్తి చేయడానికి చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ... రైతు పరపతి సంఘాల ద్వారా గోడౌన్లు కట్టి రైతులకు మంచి జరిగేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో బ్రాంచ్ లు ఉన్నాయని, ఇంకను పుట్టపర్తి, మడకశిర, రాప్తాడులలో స్థలం కేటాయిస్తే గోడౌన్లు కట్టడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే పాక్స్ ద్వారా కట్టిన గోడౌన్లను వినియోగంలోకి తీసుకురావాలని, ఎక్కడైనా గోడౌన్లకు రహదారి సౌకర్యం లేకపోతే ఉపాధి హామీలు రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో దిశా కమిటీ సభ్యులతో పాటు డ్వామా, డిఆర్డిఏ, పంచాయితీ, వ్యవసాయ అనుబంధ శాఖలు, పౌర సరఫరాలు, ఇరిగేషన్ తదితర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,









**సూళ్లూరుపేట/బివిపాలెం- సూర్య వాస్తవం:** ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 సందర్భంగా బివి పాలెంలో పర్యాటకుల కొరకు ఏర్పాటు చేసిన బోటులను తదితర ఏర్పాట్లను సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఎస్పి ఎల్ సుబ్బారాయుడు, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, వేంకటగిరి డిఎఫ్ఓ, శ్రీకాంత్, ఆర్‌డిఓలు శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, టూరిజం ఆర్. డి రమణ ప్రసాద్, సంక్షమ శాఖ అధికారి కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలసి పరిశీలించి ఫ్లెమింగో ఫెస్టివల్ కు 2026 ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం టూరిజం శాఖకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహాసభలలో రచయిత బొల్లుకు సత్కారం



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం:** అమరావతిలోని సత్య సాయి సిరిచువల్ ఆవరణంలో జాషువా కరుణశ్రీ వేదికపై నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో ఘనంగా ప్రముఖ రచయితలు కవులు ఘనంగా పోరుమామిళ్ల వాస్తవ్యులు బ్రహ్మంగారిమఠం బలిజ అన్న సంగం కార్యదర్శి కవి రచయిత బోల్లు రామ్మోహన్‌కు ప్రశంసా పత్రం బంగారు మెడల్ ఇచ్చి ఆయన్ని సన్మానించారు. ఆయన వేమన మాట- సద్దన్నపు మూట అనే కవితను హర్షద్వానాల మధ్య చదివి వినిపించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ రికార్డుల గ్రహీత గజల్ శ్రీనివాస్, మారిషస్ హరిహర దేవస్థానం ఛైర్మన్ బృందావన్ పార్థసారథి, హైకోర్టు జస్టిస్ జై.సూర్య, ఉత్తరాఖండ్ జోషి మట్ ఉత్తరాధికారి శ్రీశ్రీ ముకుందా నందగిరి. పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

## మారిషస్ దేశాధ్యక్షలకు సాదర వీడ్కోలు





**తిరుపతి /రేణిగుంట- సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన అనంతరం తిరుగుప్రయాణం అయిన మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జిసిఎస్‌కి బుధవారం మధ్యాహ్నం రేణిగుంట విమానా శ్రయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, గౌరవ మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్ జి సి ఎస్ దంపతు లకు కలంకారి శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రతిమను బహుకరించారు. అనంతరం శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్ తదితరులు మారిషస్ దేశాధ్యక్షులు ధరంబీర్ గోకుల్‌కి సాదర వీడ్కోలు పలికారు.



## హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

- మోటార్ వాహనాల తనిఖీ అధికారి విశ్వనాథ రెడ్డి
- జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన సదస్సు



**కణేకల్లు- సూర్య వాస్తవం:** జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కణేకల్లు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై. విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, ద్విచక్ర వాహన షోరూం యాజమాన్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు ప్రాణాంతకంగా మారుతున్నాయని అన్నారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారణమైతే కఠినమైన చట్టపరమైన చర్యలు, జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, కారు నడుపుతున్నప్పుడు సీట్‌బెల్ట్ ధరించక పోవడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని తెలిపారు. ఇటువంటి నిర్లక్ష్యమే దాదాపు 95 శాతం రోడ్డు ప్రమాదాలకు కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కణేకల్లు ఏఎస్ఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో తలతో పాటు ఇతర ముఖ్యమైన శరీర భాగాలకు గాయాలు కావడం వల్ల చికిత్స భారంగా మారుతోందని తెలిపారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే అనేక ప్రమాదాలను నివారించవచ్చని, అనేక కుటుంబాలు విషాదంలో మునగకుండా కాపాడుకోవచ్చని అన్నారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై. విశ్వనాథ రెడ్డి, ఆర్టీవో సిబ్బంది, కణేకల్లు ఏఎస్ఐ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15న మకర సంక్రాంతి పండుగ జరుపుకోవాలి

- పురోహితులు పంచాంగ, జ్యోతిష్య విశ్లేషకులు రామ్ కుమార్ శర్మ,



**పులివెందుల – సూర్య వాస్తవం:** హిందువులు సర్వవర్ణముల వారు అంత్యంత విశేషంగా ఆనందంగా ఆచరించే పండుగ సంక్రాంతి ఈ పండుగ మూడు రోజులు ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ పండుగ ఈ సంవత్సరం ఎప్పుడు ఆచరించాలన్న విషయమై చదవాణీల అనేకులు అనేక విధాలుగా చెప్పుతూ ప్రజలను, ఇబ్బంది పెడుతున్నారని ఈవిషయమై పురోహితులు పంచాంగ, జ్యోతిష్య విశ్లేషకులు రామ్ కుమార్ శర్మ, వివరణ ఇస్తూ ఈనెల 14వలేథి ఏకాదశి బుదవారం భోగి పండుగ అని అదేరోజు రాత్రి ర గం 54ని. శవి ఉత్తరాషాఢ నక్షత్రం 2వ పాఠం మకరరాశి ప్రవేశ జరుగు తుందని కావున 15 గురువారం ఉదయం మకర సంక్రాంతి పండుగ మరియూ పితృదేవతలకు తర్పణాలు (తిలోదకాలు) కూష్మాండ దానం (గుమ్మడికాయ) ఆచరించాలని మరియూ ద్వావశి తిథి కావడంపల్ల విశేష పుణ్యప్రదమని అదేవినంగా 16వలేది శుక్రవారం కనుమ పండుగ ఆచరించడం సర్వ శు భప్రదమని తెలిపారు.

# వేదిక్ యూనివర్సిటీ అక్రమ వీసీకి హైకోర్టులో ఎదురుదెబ్బ

## - సదాశివమూర్తి రిట్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం
## - టీటీడీ చేపట్టిన విచారణకు మార్గం సుగమం



**తిరుపతి- సూర్య వాస్తవం :** వైసీపీ పాలనలో నిబంధనలను పక్కనపెట్టి అక్రమ మార్గంలో తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ (వీసీ)గా నియమితులైన రాణి సదాశివమూర్తికి హైకోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఆయనపై జరుగుతున్న విచారణను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆదేశాల మేరకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మాన్ని విచారణాధికారిగా నియమించి, సదాశివమూర్తి నియామకంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణకు స్టే ఇవ్వాలంటూ సదాశివ మూర్తి 2025 డిసెంబర్ 31న హైకోర్టును ఆశ్రయించారు. ఈ రిట్ పిటిషన్‌పై ఈ నెల 5, 7 తేదీల్లో వాదనలు విన్న ధర్మాసనం, పిటిషనర్ అభ్యర్థనను తిరస్కరిస్తూ స్టే మంజూరు చేయలేదు. దీంతో టీటీడీ చేపట్టిన విచారణకు పూర్తి స్థాయిలో మార్గం సుగమమైంది.

**వీసీ నియామకంలో నిబంధనల ఉల్లంఘనలు**

శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయానికి వీసీ నియామకానికి సంబంధించి యూజీసీ, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించాయి. అయితే వాటిని విస్మరించి, అప్పటి టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి రాణి సదాశివమూర్తిని వీసీగా నియమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వేదిక్ యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ప్రొఫెసర్లు 62 ఏళ్లకు పదవీ విరమణ చేయాలి. కానీ 64 ఏళ్ల వయసులో ఉన్న సదాశివమూర్తిని 2022 జూలైలో వేదిక్ యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్ విభాగానికి డైరెక్టర్‌గా డెప్యుటేషన్‌పై తీసుకురావడం మొదటి పెద్ద అక్రమంగా పేర్కొనబడింది. యూజీసీ నిబంధనల ప్రకారం ఇన్‌చార్జి వీసీగా నియమించబడాలంటే సంబంధిత విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ అయి ఉండాలి. అయితే వేరే సంస్థ నుంచి డెప్యుటేషన్‌పై వచ్చిన సదాశివమూర్తికి 29-11-2022న ఇన్‌చార్జి వీసీ బాధ్యతలు అప్పగించడం రెండో పెద్ద నిబంధనల ఉల్లంఘనగా విమర్శలు ఉన్నాయి.

**యూజీసీ రెగ్యులేషన్స్‌కు విరుద్ధంగా నియామకం**

యూజీసీ రెగ్యులేషన్స్‌ఉ2018 (పాయింట్ 7.3) ప్రకారం వీసీ నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వాలి. సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాలి. సెర్చ్ కమిటీ సిఫార్సుల మేరకే నియామకం జరగాలి. కనీసం 10 సంవత్సరాల ప్రొఫెసర్ అనుభవం ఉండాలి. ఈ నిబంధనల్లో ఏ ఒక్క నిబంధన కూడా పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. సదాశివమూర్తికి కేవలం ఏడేళ్ల ప్రొఫెసర్ అనుభవం మాత్రమే ఉందని, అలాగే వేదిక్ యూనివర్సిటీ వీసీగా నియమితులవ్వాలంటే అవసరమైన సంప్రదాయ వేద విద్యాధ్యయన అర్హత కూడా లేదని విమర్శకులు చెబుతున్నారు. అయినప్పటికీ, 10-10-2023న ఆయనను పూర్తి కాల వీసీగా నియమించడం పూర్తిస్థాయి చట్ట విరుద్ధమని పండిత వర్గాలు ఆరోపిస్తున్నారు.

**విజిలెన్స్ విచారణలో అక్రమాలు నిర్ధారణ**

వేదిక్ యూనివర్సిటీ యాక్ట్‌ఉ2006 (సెక్షన్ 11(1)) ప్రకారం ఈ నియామకం జరగలేదని విజిలెన్స్ విచారణలో తేలింది. దీనిపై టీటీడీ బోర్డు 16-09-2025న రిజల్యూషన్ నెం.422, అలాగే 28-10-2025న రిజల్యూషన్ నెం.469 ద్వారా సదాశివమూర్తి నియామకం చట్ట విరుద్ధమని నిర్ణయించింది. ఈ వ్యవహారంలో
శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ యాక్ట్, 2006, యూజీసీ రెగ్యులేషన్స్-2018, ఏపీ కండక్ట్ రూల్స్..1964, ఏపీ సీసీఏ రూల్స్..1991 ఉల్లంఘించబడ్డాయని ఆరోపణలు ఉన్నాయి. హైకోర్టు తాజా ఉత్తర్వులతో అక్రమ నియామకాలపై చర్యలు తప్పవనే సందేశం స్పష్టంగా వెలువడిందని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## డీసీసీ బ్యాంక్ ఎదుట

# మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు




**రాయచోటి టౌన్ -సూర్య వాస్తవం:** సహకార సంఘ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సహకార ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా కన్వీనర్ జాఫర్ వలి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు బుధవారం రాయచోటి పట్టణంలోని డిసిసి బ్యాంక్ ఎదుట మూడవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు సాబ్ జాన్ మాట్లాడుతూ ఉన్న ఉద్యోగస్తుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గత నెల రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలను కమిషనర్ పట్టించుకోకుండా సహకార సంఘాల మీద ఉన్న అక్కసు తో సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుళ్లకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. 2019 వ సంవత్సరం వచ్చిన జీవో నెం.36 ను వెంటనే అములు పరచాలి 2019 తరవాత జాయిన్ అయిన సహకార సంఘాల పనిచేస్తున్న ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల పెంచాలని, సహకార సంఘాల ఉద్యోగస్తులకు డిఎల్ఎస్ఎఫ్ ఫండ్ ఏర్పాటు చేసి దాని ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడ బోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగాఎలక్ట్రికల్ వర్కర్స్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం సిఐటియు జిల్లా కార్య దర్శి రామాం జనేయులు అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి రాయచోటి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సిద్దమ్మ సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు అన్నమయ్య జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు జ ఎ సుబ్బా రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, ఆంజనేయరెడ్డి, జాఫర్, రెడ్డెప్పరెడ్డి, సహకార సంఘాల సీఈఓ లు,రామకృష్ణ, ఖాదర్ వల్లి, వీరభద్ర, భూపాల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వీర శేఖర్ రాజు, ప్రతాఫ్ రెడ్డి, గాకివీడు శ్రీను, రామాంజనేయులు, హరి నాథ్, షాకీర్, చంద్ర శేఖర్, మురగన్ రాజు, లక్ష్మయ్య, శివకుమార్, శివ, రాఘవేంద్ర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఆస్పత్రులు అభివృద్ధి

### - ఆయుష్ హాస్పిటల్‌కు భూమి పూజ చేసిన మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రులు ఎంతో అభివృద్ధి చెందాయని రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి యువనేత డాక్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో ఆయుష్ ఆసుపత్రికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు లక్కిరెడ్డిపల్లిలో 32 లక్షలతో ఆయుష్ ఆసుపత్రి మంజూరు అయిందని నూతన భవనం ఏర్పాటు అయిన తర్వాత ఆయుష్ డాక్టర్ను నియమిస్తారని ఆయన అన్నారు. అంతేకాకుండా లక్కిరెడ్డిపల్లి 30 పడకల కమ్యూనిటీ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అన్ని విధాల వైద్య సేవలు అందుతున్నాయని సుదూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. ఆసుపత్రి నందు 8 మంది డాక్టర్లు ఉన్నారని అన్ని రకాల జబ్బులకు చికిత్సలు చేస్తున్నారని ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 25 లక్షలతో ఆసుపత్రిలోకి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం సోడి వెంకటేశ్వర్లు ఆదిమూలం వేమయ్య కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ వెంకటరామరాజు మాజీ మండల టిడిపి అధ్యక్షుడు శంకరపు జయరాం మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఆసుపత్రి సూపర్డెంట్ విష్ణు శివప్రసాద్ డాక్టర్లు భరత్ శివప్రసాద్ మహేశ్వర్ సులోచన కీర్తి రెడ్డి సింధుజ ఉమాదేవి రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు ఓబులేసు లక్కిరెడ్డిపల్లి సింగల్ విండో అధ్యక్షుడు లక్ష్మరాజు మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి సర్పంచులు లక్ష్మనారాయణ కేశవయ్య టిడిపి నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధక వెంకటరామిరెడ్డి డీలర్ల సంఘం అధ్యక్షుడు మండ్ల రామాంజనేయులు పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలి

### - విశ్రాంతి అధ్యాపకులు చెన్నారెడ్డి
### - ఘనంగా వీడ్కోలు సభ
### - డాన్సులతో ఆకట్టుకున్న విద్యార్థులు

**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో బుధవారం నాడు కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రి డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌కే వల్లి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సభ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి అధ్యాపకులు చెన్నారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యలతో విద్యను అభ్యసించాలని స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రణా ళికను రూపొందించుకోవాలని మన మీద విశ్వాసం నమ్మకంతో విద్యను అభ్యసించి విజయం సాధించాలని క్రమశిక్షణతో మెలగాలని ఈ వీడ్కోలు అనేటువంటిది ప్రతి విద్యార్థికి కళాశాలలో తప్పనిసరి అని ఇక్కడ వీడ్కోలు పలికి మరొక కళాశాలకు ఉన్నత విద్యను అభ్యసించుటకు వెళ్లి మంచి ప్రావిణ్యత సంపాదించి జీవి తంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఈ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ కూడా కష్టపడి ఇష్టంతో చదివి మంచి మార్కులతో విజయం సాధించి మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇది పరీక్షల సమయం ప్రతి విద్యార్థి సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు సంసిద్ధమయి ఒత్తిడిని భయాన్ని దూరం చేసుకుని చక్కగా చదువుకొని పరీక్షలకు సంసిద్ధమై విజయం సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు డాన్సులు వేస్తూ కేరింతలతో ఉత్సాహాన్ని నింపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్ శారద గురు స్వప్న వీరలక్ష్మ లక్ష్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## యువతకు క్రికెట్ కిట్లు వితరణ



**ఎన్‌పికుంట - సూర్య వాస్తవం:** సంక్రాంతి సందర్భంగా నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొననున్న సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండలం గౌకనపల్లి గ్రామ యువతకు బిజెపి నాయకులు, కదిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమివుల్లా రూ.15,000 విలువ చేసే రెండు క్రికెట్ కిట్లను బుధవారం అందజేశారు. క్రికెట్ కిట్ల కోసం గౌకనపల్లి యువత అడిగిన వెంటనే స్పందించిన షేక్ సమివుల్లా, క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. గౌకనపల్లి గ్రామానికి, నంబులపూలకుంట మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా యువత ముందుకు సాగాలని ఆకాంక్షంచారు. యువత అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జల్లా రామగంగి రెడ్డి ఎన్డీయే నాయకులు తేలూరి పెద్ద బయన్న , పీరా సాబ్ అల్లాబకష్ షేక్ షబ్బీర్ మొగల్ షమీవుల్లా యం.రామాంజనేయులు రెడ్డి యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖనిజ నిక్షేపాల కోసం ఏరియల్ సర్వే

### - తహశీల్దార్ మురళీకృష్ణ






**కదిరి - సూర్య వాస్తవం:** ఖనిజనిక్షపల కోసం కదిరి మండలం ముత్యాల చెరువు గ్రామపంచాయతీలో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే జరుగుతున్నట్లు కదిరి తహసిల్దార్ మురళీకృష్ణ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అనుమతితో ముత్యాల చెరువు గ్రామపంచాయతీలో ఏరియల్ సర్వే జరుగు తున్నట్లు పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలోని ముత్యాల చెరువుతోపాటు తనకల్లు మండలం ఈ తోడు గ్రామ పంచాయతీలో కూడా ఈ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే జరగనున్నట్లు ఆయన వివరించారు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ వివరించారు. ఈ సర్వే దాదాపు మూడు నెలలపాటు కదిరి ప్రాంతంలో జరగనున్నట్లు పేర్కొన్నారు. అయితే కదిరి ప్రాంతంలో జరుగుతున్న ఏరియల్ సర్వే పట్ల ప్రజలు ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారు హెలికాప్టర్ ను చూడటానికి పిల్లలతో పాటు పెద్దలు కూడా ప్రాంతానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు కదిరి ప్రాంతంలో హెలికాప్టర్ ద్వారా జరుగుతున్న ఏరియల్ సర్వే పై ఈ ప్రాంత ప్రజలు ఆశ భవాని వ్యక్తం చేస్తున్నారు.

## తాడిపత్రి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



**తాడిపత్రి - సూర్య వాస్తవం:** తాడిపత్రి పట్టణంలోని జెసి నివాసంలో ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డిని, మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని అనంతపురం జిల్లా టిడిపి పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజుని, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని, వెంకటప్పని ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఇరువురు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సుధాకర్ రెడ్డి



**కడప/ అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతున్న కారణంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహన రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# నకిలీ నోట్లు చలామణి చేసే అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

## - రూ.2.10 లక్షల దొంగనోట్లు, 6 సెల్ఫోన్లు స్వాధీనం : డిఎస్పీ



**మదనపల్లె – సూర్యా వాస్తవం:** నకిలీ నోట్ల చలామణి కి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను మంగళవారం ముదివేడు పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.2.10 లక్షలు దొంగనోట్లు, 6 సెల్ఫోన్ల ను స్వాధీనం చేసుకుని బుధవారం స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ మహేంద్ర సమక్షంలో అరెస్ట్ చూపారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పీ మహేంద్ర, రూరల్ సీఐ రవినాయక్, ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన 9 మంది ముఠాగా ఏర్పడి నకిలీ నోట్లను చలామణి చేస్తుండేవారన్నారు. కర్ణాటక రాష్ట్రం బెల్గావ్ కు చెందిన మహమ్మద్ జుబేర్ మకందర్, హైదరాబాద్ మాణిక్యరెడ్డి, సుమన్, సైమన్, రమణప్ప సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, పేరూరు గ్రామానికి చెందిన వెంకటేష్, కురబలకోట మండలం అంగళ్లు కు చెందిన రమణప్ప లు ఏ1 ముద్దాయి నుంచి 1:2 నిష్పత్తి లో అనగా రూ. లక్ష ఒరిజినల్ నోట్లకు రూ.2 లక్షలు నకిలీ నోట్లు తీసుకునేవారు. ఆ నకిలీ నోట్లను జనావాస ప్రాంతాల్లో చలమణి చేసేవారు. ఈక్రమంలో 9 మంది నిందితులు కురబలకోట మండలం, దొమ్మన్నబావి వద్ద నోట్ల చెలామణి కోసం ప్రణాళిక రచించేందుకు మంగళవారం గుమికూడారు. సమాచారం అందుకున్న రూరల్ సిఐ రవినాయక్, ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు, క్రైమ్ పోలీసులు ప్రసాద్, చక్రపాణి తదితరులు సంఘటనా స్థలానికి వెళ్లి దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వీరిలో ఎ1, ఎ4, ఎ6 నిందితులు పరారు కాగా ఆరు మంది పట్టుబడ్డారు. నిందితుల వద్ద నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురు ముద్దాయిల కోసం గాలింపు చేస్తున్నామని త్వరలో వారిని పట్టుకుని అరెస్ట్ చేసి కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని డీఎస్పీ వెల్లడించారు.



# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేపట్టాలి

## - డీఆర్ఓ మలోల



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం :** గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదేశించారు. బుధవారం అనంత పురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను బాగా నిర్వహించాల న్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఓవరాల్ ఇంచార్జిగా ఉంటార న్నారు. జనవరి 26వ తేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. పెరేడ్ కోసం ఎన్సిసి, ఇతర స్కౌట్ విద్యార్థుల ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకి సూచించారు. జాతీయ సమైక్యత ఉట్టి పడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలన్నారు. ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, సిట్టింగ్ ఏర్పాట్ల వద్ద అవసరమైన చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రగతిపై సందేశం సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కన బరిచిన ఉద్యోగస్తులకు అందించే ప్రశంసా పత్రాల వివరాలను వెంటనే కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి రియాజ్ భాష, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా సైనిక సంక్షమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిఆర్డీఏ పిడి శైలజ, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి రవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, హౌసింగ్ పిడి శైలజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసి మల్లికార్జున, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ప్రాణ కవచం.. నిర్లక్ష్యం మృత్యు పాశం..

## - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**మదనపల్లె – సూర్య వాస్తవం:** హెల్మెట్ ప్రాణకవచం, నిర్లక్ష్యం మృత్యుపాశం అని, వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని భారంగా భావించకూడదని, అది మీ కుటుంబానికి ఇచ్చే భరోసా అని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె పట్టణం లోని మిషన్ కాంపౌండ్ వద్ద నిర్వహించిన 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ హెల్మెట్ ధరించి మిషన్ కాంపౌండ్ నుండి చౌడేశ్వరి సర్కిల్ వరకు బైక్ నడిపి ప్రజల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను విశ్లేషిస్తే, 70 శాతం మరణాలు హెల్మెట్ లేకపోవడం వల్లే సంభవిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయన్నారు. తలకు తగిలే చిన్న గాయం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుని, ఆ కుటుంబాన్ని రోడ్డున పడేస్తోందని, ఇది అత్యంత విచారకరమన్నారు. వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం వల్ల సంపూర్ణ రక్షణ లభిస్తుందని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ట్రిపుల్ రైడింగ్ వంటివి చట్టరీత్యా నేరమని తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం ప్రాణాంతకమని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, అతివేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి, డీఎస్పీ మహేంద్ర ట్రాఫిక్ సీఐ గురునాథ్, సీఐ లు మహమ్మద్ రఫీ, రాజారెడ్డి, కళా వెంకటరమణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సఖి సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



**కణేకల్ – సూర్య వాస్తవం :** మహిళల ఆరోగ్య సంరక్షణ, పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'సఖి సురక్ష' కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కణేకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలుగుదేశం సీనియర్ నాయకులు అయినా లాలెప్ప,రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, కవిటి మాబు వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి మహిళకు రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు ఈ పథకం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, ముందుగానే పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాతో చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు సత్యకుమార్, నారా యణలు, అలాగే ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వారు తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు, రాయదుర్గం నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.వైద్య పరీక్షలకు హాజరయ్యే మహిళలు తమ ఆరోగ్య సమస్యలు, రోగ లక్షణాలను దాపరికం లేకుండా నిపుణ వైద్యులకు తెలియజేయాలని నాయకులు సూచించారు. స్థానికంగా నిర్వహించే పరీక్షల్లో ప్రాథమిక లక్షణాలు గుర్తిస్తే, అనంతపురంలో తదుపరి పరీక్షలకు సిఫారసు చేసి, అవసరమైన వారికి మెరుగైన ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న మహిళలు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించు కోవాలని కనేకల్ తెలుగుదేశం నాయకులైన అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు లాలెప్ప, సొసైటీ ఆదర్శ బ్యాంక్ అధ్యక్షుడు రైస్మిల్ చంద్ర, మార్కెట్ యార్డ్ ఉపాధ్యాయుడు చాంద్ భాషా తెలుగుదేశం సీనియర్ నాయకులు కవిట్ మాబు సాబ్ వారు తెలిపారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు



**కుప్పం – సూర్య వాస్తవం :** టీచింగ్ ఇంగ్లీష్ ఇన్ రూరల్ ఇండియా ఇష్యూస్, ఇన్నోవేషన్స్ అండ్ ఇంటర్వెన్షన్స్ అనే అంశంపై బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగి సిందని కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణమూర్తి తెలియజేశారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల నుండి పరిశోధకులు పాల్గొన్నారు. 50 మంది తమ పరిశోధన పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆంగ్ల భాష బోధనలో ఉన్న సమస్యలను ఈ సదస్సులో చర్చించి వాటిని అధిగమించడానికి సూచనలు, సలహాలు చర్చించడం జరిగిందని అన్నారు. సెమినార్ కన్వీనర్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమమైన ఇంగ్లీష్ బోధన చేయడానికి పరిష్కార మార్గాలు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ విజయ్, డాక్టర్ అబ్దుల్ రహమాన్, పీఎం ఉష కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, సెమినార్ కో కన్వీనర్ నమ్రత, అధ్యాపకులు డాక్టర్ కే మాధవి, డాక్టర్ చంద్రబాబు, రంగయ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 'అనంత పాలధార' కోసం ఏర్పాట్లను చేపట్టాలి

## - ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం:** అనంత పాలధార, అనంతపురం జిల్లా స్థాయి పాల దిగుబడి పోటీల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం మండలం ఆకుతోటపల్లి గ్రామం వద్దనున్న శివాలయం దగ్గర పశుసంవర్ధక శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న అనంత పాలధార, అనంతపురం జిల్లా స్థాయి పాల దిగుబడి పోటీలు – 2026కు సంబంధించిన ఏర్పాట్లను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పాల దిగుబడి పోటీలు కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి పాల దిగుబడి పోటీలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రేమ్ చంద్, పశుసంవర్ధక శాఖ డీడీలు రమేష్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, ఏడీలు ప్రకాష్, రత్నకుమార్, రామచంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని రైతు మృతి



**మదనపల్లె – సూర్య వాస్తవం :** కారు ఢీకొని రైతు కూలీ మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గట్టు పంచాయతీ పేగలపెంట గ్రామానికి చెందిన రైతుకూలీ రామకృష్ణ (50) ద్విచక్ర వాహనంలో గట్టులో జరుగుతున్న వారపు సంతకు వెళ్ళాడు. సంతలో కూరగాయలు కొనుగోలు చేసుకుని ద్విచక్రవాహంలో ఇంటికి వెళుతుండగా వెనకవైపు నుంచి అతి వేగంగా వచ్చిన కారు ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన బాధితున్ని స్థానికులు 108లో మదనపల్లె ప్రభు త్వాసుపత్రికి తరలించారు. పరీక్షంచిన వైద్యులు చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో రామకృష్ణ మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మదేవి, కుమార్తె రెడ్డమ్మ ఉన్నారు. బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

